# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 373 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, మంగళవారం.20.05.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సీ ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## హైదరాబాద్ గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం



**హైదరాబాద్, నివాస్ న్యూస్ మే 19**

మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని.. ఘటనపై దర్యాప్తునకు ఆదేశించినట్లు తెలియజేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## అమెరికా మాజీ అధ్యక్షుడు బైడెన్‌కు ప్రొస్టేట్ కేన్సర్!

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

వాషింగ్టన్ : అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ తీవ్రమైన ప్రొస్టేట్ కేన్సర్‌తో బాధ పడుతున్నట్లు డెమొక్రటిక్ పార్టీ కార్యాలయం ఆదివారం ప్రకటించింది. ఆ కేన్సర్ ఆయన శరీరంలో ఎముకలకు కూడా వ్యాపించిందని తెలిపింది. మూత్రసంబంధిత సమస్యలు తలెత్తడంతో పరీక్షలు చేయించగా, ప్రొస్టేట్ నాడ్యూల్‌ను కనుగొన్నారు. ఆయనకు చికిత్సనందించే విషయమై ప్రస్తుతం వున్న అవకాశాలు, మార్గాలను బైడెన్ కుటుంబం పరిశీలిస్తోందని పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ విషయం తెలిసిన వెంటనే అధ్యక్షుడు ట్రంప్, మాజీ అధ్యక్షుడు బారక్ ఒబామా, కమలా హారిస్, భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రభృతులు స్పందించారు.

## రోడ్డు ప్రమాదం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన తెలంగాణరాష్ట్ర మంత్రి సీతక్క




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 19**

నిన్న రాత్రి మేడారం వన దేవతలను దర్శించుకొని తిరిగి వస్తుండగా ఆగి ఉన్న ట్రాక్టర్ ను ఇసుక లారీ ఢీకొనగా ఇద్దరు మృతి చెందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్ర మంత్రి సీతక్క ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులను అప్రమత్తం చేసి ప్రమాదం గల కారణాలను అడిగి తెలుసుకున్నారు గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేస్తూ పోలీస్ అధికారులు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధిక వేగం తో వెళ్తున్న వాహనాలను నియంత్రించి ప్రమాదాలను అరికట్టాలని సూచించారు గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితి పై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు


## నేడు ఇందిరా సౌర గిరిజల వికాస పథకం ప్రారంభం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 19**

తెలంగాణ రాష్ట్రంలో పోడు భూములను వ్యవసాయ క్షేత్రంగా తీర్చిదిద్ది మెరుగైన ఉత్పాదకత సాధించేలా ప్రభుత్వము ఇందిరా సౌర గిరిజన వికాసం పథకాన్ని చేపట్టబోతుంది, తద్వారా గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందని భావిస్తుంది, ఈ నేపథ్యంలోనే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేడు నాగర్‌కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా ఆమ్రాబాద్ మండలం మాచారం గ్రామాన్ని సందర్శించనున్నారు. ఈ సందర్భంగా రూ.12,600 కోట్ల వ్యయంతో చేపట్టిన ఇందిరా గిరి జల వికాస పథకాన్ని అధికారికంగా ప్రారంభించనున్నారు. పథకం ప్రారంభ కార్యక్రమం లో భాగంగా 23 మంది చెంచు గిరిజన రైతులకు సౌర ప్యానెళ్లు , సోలార్ పంపు సెట్లు ఉచితంగా పంపిణీ చేయనున్నారు. అంతకుముందు, సీఎం రేవంత్ తన స్వగ్రామం కొండారెడ్డిపల్లికి వెళ్లి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నా రు. తెలంగాణ ప్రభుత్వ ప్రాధాన్య ప్రాజెక్టులలో ఒకటైన ఇందిరా గిరి జల వికాసం పథకం ద్వారా గిరిజన రైతులకు ఉచితంగా సౌర విద్యుత్ అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా ఆర్ ఓ ఎఫ్ ఆర్. పట్టాలు కలిగిన గిరిజనులకు ఈ పథకం వర్తించనుంది. వచ్చే ఐదేళ్లలో 2.10 లక్షల మంది గిరిజన రైతులకు లబ్ధి చేకూరేలా ప్రభుత్వం ఈ పథకాన్ని రూపకల్పన చేసింది. 10 వేల మంది గిరిజన రైతులకు సంబంధించిన 27,184 ఎకరాల భూములను అభివృద్ధి చేయనున్నారు.

## బంగ్లా దేశి వస్త్రాల దిగుమతులను ఓడరేవులకే మాత్రమేపరిమితం మోది



Government of India
Ministry of Commerce & Industry
Department of Commerce
Directorate General of Foreign Trade
Vanijya Bhawan

Notification No.07/2025-26
New Delhi, Dated: 17 May, 2025

Subject: Port restriction on import of certain goods from Bangladesh to India - Insertion of a new Para 19 under 'General Notes Regarding Import Policy' under ITC (HS), 2022 Schedule 1 (Import Policy)

-[]---[]-

S.O. (E). In exercise of powers conferred by Section 3 read with Section 5 of Foreign Trade (Development & Regulation) Act, 1992, read with paragraph 1.02 and 2.01 of the Foreign Trade Policy (FTP) 2023, as amended from time to time, the Central Government hereby introduces a new Para 19 to General Notes Regarding Import Policy under ITC (HS), 2022 Schedule 1 (Import Policy) with immediate effect.

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 19**

బంగ్లాదేశీ వస్త్రాల దిగుమతులను మోదీ ప్రభుత్వం కోల్ కతా, ముంబై ఓడరేవులకు మాత్రమే పరిమితం చేసింది. ఈశాన్య ల్యాండ్ పోర్టులను మూసివేసింది.

## గిరిజన రైతులు ఆర్థికంగా ఎదగాలన్నదే మా ధ్యేయం సీఎం రేవంత్ రెడ్డి!

**నాగర్ కర్నూలు జిల్లా నివాస్ న్యూస్ మే 19**

ఇందిర సౌర గిరి జల వికాసం పథకంలో భాగంగా రైతులకు సోలార్ పంప్ సెట్లు ఉచితంగా ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 5.7.5 హెచ్ పి పంపుసెట్లు ఇస్తామన్నారు. అచ్చంపేటను మోడల్ నియోజకవర్గంగా మారుస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. నాగర్ కర్నూల్ పర్యటనలో భాగంగా ఇవాళ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అమ్రాబాద్ మండలంలోని మాచారం చేరుకున్నారు. ఈ మేరకు ఆయన ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్ర మార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ కూడా పాల్గొన్నారు. తెలంగాణలో అటవీ హక్కుల చట్టం కింద 6.69 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న భూములకు పోడు పట్టాలు మంజూరైన నేప థ్యంలో బీడు వారుతున్న పోడు భూములకు జలకళను తెచ్చేందుకే సర్కార్ ఇందిర సౌర గిరి జల వికాసం' పథకాన్ని ప్రవేశ పెట్టింది. రాబోయే ఐదేళ్లలో 2.10 లక్షల ఎకరాల పోడు భూముల్లో సాగుకు వంద శాతం సబ్సిడీతో సోలార్ పంప్ సెట్లను అందజేయను న్నారు. ఈ పథకాన్ని అమలు చేయడం ద్వారా గిరిజన రైతులు ఆర్థికంగా బలంగా చేకూరుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అదేవిధంగా విద్యుత్ సౌకర్యం లేని 6 లక్షల ఎకరాలకు ఇందిర సౌర గిరి జల వికాసం పథకం వర్తించనుంది. గిరిజన రైతుకు 2 ఎకరాల కన్నా ఎక్కువ భూమి ఉంటే సింగిల్ యూనిట్, అంతకు తక్కువగా ఉంటే.. సమీప రైతులను కలిపి బోర్‌వెల్ యూజర్ గ్రూపుగా ఏర్పాటు చేయనున్నారు. ఇందిర సౌర గిరి జల



వికాసం' పథకం ప్రారంభో త్సవం సందర్భంగా గిరిజన రైతులతో నిర్వహించిన ముఖాముఖిలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవ సాయం కోసం సౌర విద్యుత్ ఏర్పాటు చేశామని అన్నారు. అదేవిధంగా అదనంగా వచ్చే సోలార్ విద్యుత్‌ను ప్రభుత్వానికి అమ్మాలని ఆయన సూచించారు. గిరిజన రైతులు ఒకే పంట మీద ఆధారపడొద్దని.. వివిధ రకాల పంటలను సాగు చేయాలన్నారు. అప్పుడే ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉ ంటుందని తెలిపారు. సోలార్ పంపు సెట్ల ఏర్పాటులో భాగంగా అర్హులైన ప్రతి రైతుకు పంపు సెట్లు ఇస్తామన్నారు. నల్లమల్ల అటవీ ప్రాంతంలో ఇన్నాళ్లు విద్యుత్ కనెక్షన్లు తీసుకునేందుకు విద్యుత్ శాఖతో గిరిజన రైతులకు తీవ్ర ఇబ్బందులు ఉండే వని.. ఇకనుంచి ఎవరికీ ఇటువంటి ఇబ్బందులు ఉండవు అన్నారు.

## మహిళా అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క.

**ములుగు నివాస్ న్యూస్ మే 19**

ములుగు జిల్లా లో మంత్రి సీతక్క ఈరోజు సుడిగాలి పర్యటనలు చేశారు. మహిళా స్వాలంబన అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా స్వగ్రామమైన జగ్గనపేటలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. తగనంతరం సీతక్క, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.ఇల్లాలి అక్షరాస్యత ఇంటికి వెలుగు అని, ఇల్లాలి "ఆర్థిక అక్షరాస్యత ఈ దేశానికే వెలుగు" అని ప్రగాఢంగా నమ్మిన మన, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో, మహిళలు ఆర్థిక స్వావలంబనతో ఎదిగేలా చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వ0 ముందుకు వెళ్తుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో స్త్రీని ఇంటి మహా లక్ష్మిగా భావించడం జరుగుతుందని, అందులో భాగంగానే మన ప్రజా ప్రభుత్వం మహా లక్ష్మీ ఉచిత బస్సు పథకం తీసుకు రావడం జరిగిందని అన్నారు. అన్ని విషయాల్లో మహిళలు కూడా భాగస్వామ్యం వహించేలా వంటింటి నుండి వారి అడుగు బయటకు పడేలా ఒక గుణాత్మకమై మార్పును తీసుకు వచ్చిందని అన్నారు. మన ప్రజా ప్రభుత్వము తీసుకు వస్తున్న ప్రతీ పథకం యొక్క ఉద్దేశ్యం తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు ఆర్థిక స్వావలంబన చేకూర్చి తద్వారా సాధికారతను సాధించడమే అని అన్నారు. అందులో భాగంగానే వివిధ రంగాల్లో మహిళలకు విశేషమైన ప్రోత్సాహం అందించడం జరుగుతుందని అన్నారు. మన తెలంగాణా ప్రభుత్వం ఆ కోణంలోనే ఆలోచించి మహిళలకు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో బస్సులు కొనుగోలు చేసి తెలంగాణా ఆర్ టి సి.కి అద్దెకివ్వడం ద్వారా వారిని ఓనర్లుగా తీర్చిదిదడం జరుగుతుందని ఇలా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేలా ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించుకుందని అన్నారు.





ప్రభుత్వం ద్వారా అందించే ఇందిరమ్మ ఇండ్లు కావచ్చు మరేదైనా ఇతర సంక్షేమ పథకాలు అన్నీ ఇంటి ఆడబిడ్డ పేరు మీదనే మంజూరు చేస్తూ తెలంగాణా ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో ఉన్న మహిళలను చిరు వ్యాపారులుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతోనే మహిళలకు ఈ ఉచితకుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. మహిళా సాధికారత కేంద్రం మరియు డేటా ప్రో సంస్థ (ఎన్జీవో) ల ఆధ్వర్యంలో ప్రారంభించుకున్న ఈ శిక్షణ ద్వారా మీరంతా స్వయం ఉ పాధి వైపు అడిగేయాలని, మీరు ఇప్పుడు వేసే ఈ తొలి అడుగులే ఓ మహా వ్యాపార సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసేలా ముందుకు తీసుకు వెళతాయని, కాకపోతే దానికి తగిన ఓర్పు, పట్టుదల, అంకిత భావం, ముఖ్యంగా కుటుంబం నుండి ప్రోత్సాహం అవసరం అని ఈ శిక్షణకు వచ్చిన మహిళలకు సూచించారు. అనంతరం ఈ శిక్షణలో పాల్గొనబోతున్న అక్కా చెల్లెల్లు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.

## రూపం మార్చుకుని మరింత డేంజరస్ గా దూసుకొస్తున్న కరోనా

### ప్రపంచవ్యాప్తంగా మళ్లీ కరోనా కేసుల పెరుగుదల
### హాంగ్‌కాంగ్, సింగపూర్‌లలో తీవ్రంగా ఇన్ఫెక్షన్లు
### కొత్త వేరియంట్లు, వ్యాక్సిన్ల ప్రభావం తగ్గడమే కారణమని అంచనా

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 19**

ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో కరోనా మహమ్మారి మరోసారి ఆందోళనకర స్థాయిలో విస్తరిస్తోంది. ముఖ్యంగా హాంగ్‌కాంగ్, సింగపూర్ వంటి ఆసియా దేశాల్లో గత కొన్ని వారాలుగా ఇన్‌ఫెక్షన్ల సంఖ్య గణనీయంగా పెరగడమే కాకుండా, ఆసుపత్రుల్లో చేరేవారి సంఖ్య, మరణాలు కూడా అధికమవుతుండటం కలవరపెడుతోంది. దాదాపు ఏడాది విరామం తర్వాత కొన్ని ప్రాంతాల్లో మళ్లీ కేసులు నమోదు కావడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది. గతంలో తీసుకున్న వ్యాక్సిన్ల ద్వారా లభించిన రోగనిరోధక శక్తి క్రమంగా తగ్గడం, కొత్త కరోనా వేరియంట్లు వేగంగా వ్యాప్తి చెందడమే ఈ ప్రస్తుత ఉద్ధృతికి ప్రధాన కారణాలుగా నిపుణులు భావిస్తున్నారు. అమెరికా అంటువ్యాధుల నిపుణుల సమాచారం ప్రకారం, ప్రస్తుతం నమోదవుతున్న కేసుల్లో 70 శాతం వరకు ఎల్‌పీ.8.1 అనే కొత్త వేరియంట్ వల్లేనని, మరో 9 శాతం కేసులకు ఎక్స్ఎఫ్‌జీ వేరియంట్ కారణమని తేలింది. ఆగ్నేయాసియాలోని అనేక ప్రాంతాల్లోఈ కొత్త వేరియంట్ల వ్యాప్తి ప్రజల్లో తీవ్ర భయాందోళనలు సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో, ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే కరోనా బూస్టర్ డోసులు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఫ్లూ వ్యాక్సిన్ తరహాలోనే కోవిడ్ వ్యాక్సిన్‌ను కూడా పరిగణించాలని వారు చెబుతున్నారు. మరోవైపు,




ఈ పెరుగుతున్న ముప్పును ఎదుర్కొ నేందుకు అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ), నోవావాక్స్ సంస్థ అభివృద్ధి చేసిన కొత్త వ్యాక్సిన్‌కు అత్యవసర వినియోగ అనుమతి మంజూరు చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో, మరోసారి కరోనా విలయతాండవం చేస్తుందేమోనన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి

# సబ్సిడీపై జీలుగా విత్తనాలు పంపిణీ.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలం.ఆగ్రో రైతు సేవ కేంద్రం, మాగనూర్ నందు ఉదయం 10: 30 గంటలకు 50% సబ్సిడీ పై జీలుగా పచ్చి రొట్టె పైరు విత్తనాల పంపిణీ జరుగుతుంది. కావున విత్తనాలు కావల్సిన రైతులు మీ సంబంధిత ఏ ఈ ఓ ను సంప్రదించి పర్మిట్ జెనరేట్ చేసుకోనీ ఆగ్రో రైతు సేవ కేంద్రం మాగనూర్ నందు జీలుగా విత్తనాలు తీసుకోవాలని తెలియజేయుచున్నము.

కావల్సిన ధ్రువ పత్రాలు
పట్టదార్ పాస్ పుస్తకం జిరాక్స్
ఆధార్ కార్డ్ జిరాక్స్
క్వింటాల్ మొత్తం ధర 14250/- రూపాయలు
సబ్సిడీ (50%) క్వింటాల్ కు 7125/- రూపాయలు
రైతు వాట క్వింటాల్ కు 7125/- రూపాయలు
30 కిలోల బ్యాగ్ ధర 2137.5 రూపాయలు.
30 కిలోల బ్యాగ్ 2.5 ఎకరాలకు సరిపోతుంది
ఇట్లు మండల వ్యవసాయ అధికారి మాగనూర్

# జిల్లా వైద్యాధికారి ని కలిసిన ఉమ్మడి జిల్లా108 ప్రోగ్రామ్ మేనేజర్



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా :ఈఎంఆర్ఐ సంస్థ 108/102 అంబులెన్స్ ల మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవి నారాయణపేట జిల్లా డీఎంహెచ్ఓ జయచంద్ర మోహన్ ను సోమవారం కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ప్రోగ్రామ్ మేనేజర్ జిల్లాలో ఉచిత సేవలు అందిస్తున్న 108/102 సేవలను గురించి వివరించారు.అంబులెన్స్ లో ఉన్న పరికరాలు,మందుల గురించి వివరించడం జరిగింది.అత్యవసర సమయంలో ప్రజలు 108 కాల్ చేస్తే, తక్షణమే స్పందించి సేవలు అందిస్తామని, ఈ సందర్భంగా జిల్లా డీఎంహెచ్ఓ జయచంద్ర మోహన్ ప్రజలకి 108/102 అంబులెన్స్ ల ద్వారా మరింత మెరుగైన సేవలను అందించాలని పేర్కొన్నారు

# తెలంగాణలో పెరిగిన మద్యం ధరలు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 19**

తెలంగాణ రాష్ట్రంలో మద్యం ధరలు పెరిగాయి. క్వార్టర్? బాటిల్? మద్యానికి రూ.10, హాఫ్?, ఫుల్? బాటిళ్లపై రూ.20, 40 చొప్పున పెంచుతూ తెలంగాణ బెవరేజెస్? కార్పొరేషన్ లిమిటెడ్? నిర్ణయం తీసుకుంది. పెంచిన ధరలు ఇవాల్టి నుంచి అమల్లోకి రానున్నాయి. డిపోలతో పాటు మద్యం దుకాణాలకు సర్క్యులర్లు జారీ చేసింది. బ్రూవరీల యాజమాన్యాల డిమాండ్ల మేరకు సర్కార్? నిపుణుల కమిటీ ఇచ్చిన సిఫార్సుల ఆధారంగా గత ఫిబ్రవరిలో బీర్ల ధరలను పెంచింది. ఇదే క్రమంలో ఇప్పుడు మద్యం ధరలను పెంచింది. జస్టిస్ జైశ్వాల్ కమిటీ సిఫార్సులకు అనుగుణంగా బీర్ల ధరలపై 15 శాతం పెంచుతూ ఫిబ్రవరి 11న సర్కార్ నిర్ణయం తీసుకుం ది. 2019 నుంచి రాష్ట్రంలో బీర్ల ధరలు పెరగలేదు. ముడి పదార్థాల రేట్లు పెరిగినా, అప్పటి ధరతోనే బ్రూవరీస్ కంపెనీలు సరఫరా చేస్తూ వచ్చాయి. వివిధ సంప్రదారులు, బేవరేజెస్ కంపెనీల విజ్ఞప్తుల మేరకు ఒక్కో బీరు బాటిల్‌పై కనీసం రూ.18 నుంచి గరిష్ఠంగా రూ.50 వరకు పెంచుతూ ప్రభుత్వం నిపుణుల కమిటీ ఇచ్చిన సిఫార్సుల ఆధారంగా గత ఫిబ్రవరిలో బీర్ల ధరలను పెంచింది ఇదే క్రమంలో ఇప్పుడు మద్యం ధరలను పెంచింది.


# మాగనూర్ లో ఘనంగా. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40.వ జయంతి




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.మాగనూరు మండల కేంద్రంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించరు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుంజనూరు ఆంజనేయులు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట వీరుడు పేదల కోసం, సమాజ సమానత్వం కోసం, ఆయన జీవితం అంకితం చేయడ0 జరిగింది. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, కమ్యూనిస్టు భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి సామాజిక న్యాయం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహొన్నతమైన వ్యక్తి సుందరయ్య కుల వ్యవస్థను నిరసించిన ఇతను అసలు పేరు పుచ్చలపల్లి సుందర రామిరెడ్డి లోని రెడ్డి అనే పేరు తొలగించుకున్నాడు స్వాతంత్ర సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు సుందరయ్య భార్య కూడా సిపిఐఎంలోని ముఖ్య నాయకురాలు తెలంగాణ ప్రజల పోరాటం దాన్ని పాఠాలు విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు నివేదికలు రాశాడు పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేశాడు ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్లేవాడు పుచ్చలపల్లి సుందరయ్య శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విడవలూరు మండలం, అలగానిపాడు గ్రామంలో ఒక భూస్వామ్య కుటుంబంలో 2013 మే 1న జన్మించాడు తండ్రి వెంకటరామిరెడ్డి తల్లి శేషమ్మ తల్లిదండ్రులు ఇతనికి సుందర రామ్ రెడ్డి అని పేరు పెట్టారు ఆర్యల వయసులో తండ్రి మరణించాడు. ప్రాథమిక విద్య ను వీధి బడిలోనే పూర్తి చేశారు తర్వాత అక్కయ్య వాళ్ళ ఇంటి వద్ద ఉంటూ తిరువల్లూరు ఏలూరు రాజమండ్రి మద్రాసులలో చదివాడు ఇతనేని కమ్యూనిస్టు గాంధీ అంటారు పెళ్లి చేసుకున్న తర్వాత సంతానం కలిగింది తన ప్రజాసేవకు అబ్బందాలు బాంధవ్యాలు అడ్డు తగులుతాయని పెళ్లి కాగానే కుటుంబ నియంత్రణ చికిత్స చేయించుకున్నాడు తండ్రి నుండి వంశపారంపర్యంగా లభించిన ఆస్తిని పేద ప్రజలకు పంచి వేశాడు 1985 మే 19న మద్రాసులోని అపోలో ఆసుపత్రిలో పుచ్చలపల్లి సుందరయ్య గారు కన్నుమూశారు హైదరాబాద్ బాలింగంపల్లిలో ఆయన పేరుతో గ్రంథాలయం ఆడిటోరియం పార్కు ఏర్పాటయ్యాయి. .ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు పి .బాలు గోవిందు ఎస్ఎఫ్ఐ నాయకులు నయీమ్ వివో ఏల సంఘం మండల అధ్యక్షులు పి బాబు రాఘవేంద్ర నర్సింలు మారెప్ప తదితరులు పాల్గొనడం జరిగింది

# జూన్ 1వ తేదీ నుంచి తెలుగు రాష్ట్రాల్లో సినిమా థియేటర్లు బంద్



**హైదరాబాద్, నివాస్ న్యూస్ మే 19**

జూన్ 1వ తేదీ నుంచి రెండు తెలుగు రాష్ట్రాల్లో సినిమా థియేటర్లను బంద్ చేయాలని తెలుగు రాష్ట్ర ఫిల్మ్ ఎగ్జిబిటర్లు నిర్ణయించారు. అద్దె ప్రాతిపదికన సినిమాలను ప్రదర్శించలేమని, పర్సంటేజీల రూపంలో చెల్లిస్తేనే సినిమాలు ప్రదర్శిస్తామని వారు నిర్ణయం తీసుకున్నారు. అప్పటివరకు థియేటర్లన్నీ మూసేయాలని భావించారు. నిర్మాతలు దిల్ రాజు, సురేష్ బాబు సహా 60 మంది ఎగ్జిబిటర్లు సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

# లష్కరే తొయిబా టాప్ టెర్రరిస్టు సైఫుల్లా ఖలీద్ హతం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 19**

పాకిస్తాన్ లో ఖలీద్ ను కాల్చి చంపిన గుర్తు తెలియని వ్యక్తులు. లష్కరే లాంచ్ కమాండర్లతో కలిసి పని చేస్తున్న సైఫుల్లా ఖలీద్. ఉగ్రవాదులు నేపాల్ నుంచి భారత్ లోకి చొరబడేందుకు ఖలీద్ సాయం. 2006లో నాగపూర్ ఆర్ఎస్ఎస్ కేంద్ర కార్యాలయంపై దాడి వెనక ఖలీద్. 2005 ఐఐఎస్సీ క్యాంపస్ దాడి వెనక కూడా ఖలీద్ పాత్ర. 2001 రాంపూర్ సీఆర్పీఎఫ్ క్యాంప్ పై దాడి ఘటనలోనూ సైఫుల్లా ఖలీద్ నిందితుడు. చాలా కాలం పాటు నేపాల్ లో ఉంటూ లష్కరే కార్యకలాపాలు నిర్వహించిన ఖలీద్

# పల్లె వెలుగు బస్సు కు ఎక్స్ ప్రెస్ చార్జీలు సరికాదు..

## సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్...






నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పల్లె వెలుగు బస్సులకు ఎక్ ప్రెస్ చార్జీలు వసూలు చేస్తున్నారని అది సరికాదని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లాలోని నారాయణపేట డిపోతో పాటు రాష్ట్రంలోని అన్ని డిపోల పరిధిలో గల పల్లె వెలుగు బస్సులను ఆర్టీసీ అధికారులు ఆయా పట్టణాలకు పంపుతూ ఎక్స్ ప్రెస్ చార్జీలు వసూలు చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని ఆయన పేర్కొన్నారు. అత్యవసరంగా తప్పని పరిస్థితులలో పండుగలకో,జాతర్లకో ప్రయాణికులు అధికంగా ప్రయాణిస్తుంటారు కనుక ఆ సమయంలో బస్సుల లేమితో పల్లె వెలుగు బస్సులను కూడా ఎక్స్ ప్రెస్ లుగా నడిపితే సరిపోతుందని అలాకాకుండా ప్రతినిత్యం బస్సుల కొరత పేరుతో పల్లె వెలుగు బస్సులకు ఎక్స్ ప్రెస్ చార్జీలు వసూలు చేసి ప్రయాణికుల సౌకర్యాలను హరించడ0 ఎంతవరకు సమంజసమన్నారు.తక్షణమే తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని డిపోలలో నూతన ఎక్స్ ప్రెస్ బస్సులతో పాటు పల్లె వెలుగు బస్సులను ఏర్పాటుచేసి ప్రయాణికుల ఇక్కట్లను తొలగించాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

# మావోయిస్టుల కుట్రను భగ్నం చేసిన భద్రతా బలగాలు





**చతిస్గడ్/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 19**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం గడియాబాద్ జిల్లాలో మావోయిస్టుల కుట్ర భగ్నం భద్రతా బలగాలే లక్ష్యంగా ఐఈడీ బాంబులు అమర్చిన మావోయిస్టులు మెయిన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గార్మెండ్ అడవుల్లో ఘటన ఐఈడీ బాంబులను గుర్తించి నిర్వీర్యం చేసిన భద్రతా బలగాలు.

# అకాల వర్షానికి కూలిన పేదోడి ఇల్లు

**సిద్దిపేట జిల్లా నివాస్ న్యూస్ మే 19**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలో ఆదివారం రాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది, ఈదురు గాలులకు పలు గ్రామాల్లో భారీనష్టం కలిగించింది, ఇండ్ల రేకులు ఎగిరిపడ్డాయి చెట్లు నేల కూలిపోవడంతో పాటు.. విద్యుత్ స్తంభాలు ఒరిగిపడ్డాయి, దీంతో సిద్దిపేట జిల్లాలో తీవ్ర నష్టం కలిగించింది ఈ క్రమంలోనే దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేట 9 వ వార్డుకు చెందిన జనగామ చంద్రం ఇంటిపై చెట్టు విరిగి పడటం తో కూలి పని చేసుకుంటూ బ్రతికే ఆ పేదోడి గూడు కూలిపోయింది. అతని కున్న చిన్నపాటి ఇంటిపై పెద్ద వేప చెట్టు పడడంతో ఆ ఇల్లు పూర్తిగా ధ్వంసం అయింది. దీంతో ఉండడానికి ఇల్లు లేక దిక్కుతోచని స్థితిలో ఉన్న చంద్రం తమను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కాగా దుబ్బాక తహసీల్దార్ ఈ.సంజీవ్ కుమార్ ఆదేశాల మేరకు ఆర్ఐ హరికిషన్ ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. మండలంలోని హబ్సిపూర్ పిట్టల వాడలో 7 గుడిసెలు



పాక్షికంగా ధ్వంసం అయి నట్లు ఎమ్మార్వో సంజీవ్ కుమార్ తెలిపారు.

# ఐ పి ఎల్ -2025 తేలిన మూడు ప్లేఆఫ్ బెర్తులు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 19**

మ్యాచ్ 1పంజాబ్ కింగ్స్ – రాజస్థాన్ రాయల్స్ కీలకమైన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ చివరి దశలో విజయం సాధించి, ప్లేఆఫ్‌కు అర్హత సాధించింది. జైపూర్‌లో జరిగిన ఉత్కంఠభరిత పోరులో పంజాబ్ కింగ్స్ 10 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించింది. పంజాబ్ 219/5 స్కోరు చేసింది, ఇందులో నేహల్ వధేరా (70 పరుగులు, 37 బంతులు, 5 ఫోర్లు, 5 సిక్సర్లు) మరియు శశాంక్ సింగ్ (59 పరుగులు, 30 బంతులు, 5 ఫోర్లు, 3 సిక్సర్లు) ప్రధాన పాత్ర పోషించారు. రాజస్థాన్ రాయల్స్ తరఫున యశస్వి జైస్వాల్ (50 పరుగులు, 25 బంతులు, 9 ఫోర్లు, 1 సిక్సర్) మరియు ధ్రువ్ జురెల్ (53 పరుగులు, 31 బంతులు, 3 ఫోర్లు, 4 సిక్సర్లు) పోరాటపటిమను కనబరిచినా, హర్‌ప్రీత్ బ్రార్ (3/22) అద్భుతమైన బౌలింగ్‌తో పంజాబ్ విజయాన్ని ఖరారు చేశాడు.

మ్యాచ్ 2 ఢిల్లీ క్యాపిటల్స్ – గుజరాత్ టైటాన్స్ గుజరాత్ టైటాన్స్ 10 వికెట్ల భారీ విజయం సాధించి, ప్లేఆఫ్‌కు అర్హత సాధించింది. ఢిల్లీ జట్టుకు నిరాశ కలిగించిన రాత్రి. గుజరాత్ టైటాన్స్ 205/0 స్కోరు చేసి, 10 వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించింది. సాయి సుధర్శన్ (108 పరుగులు, 61 బంతులు, 12 ఫోర్లు, 4 సిక్సర్లు) మరియు శుభ్‌మన్ గిల్ (93 పరుగులు, 53 బంతులు, 3 ఫోర్లు, 7 సిక్సర్లు) అద్భుతమైన భాగస్వామ్యంతో ఢిల్లీ బౌలర్లను పూర్తిగా కట్టడి చేశారు. కే.ఎల్ రాహుల్ చేసిన 112 పరుగులు (65 బంతులు, 14 ఫోర్లు,




4 సిక్సర్లు) కూడా ఢిల్లీకి సరిపోలలేదు.

ఐపీఎల్ 2025 ప్లేఆఫ్‌కు అర్హత పొందిన జట్లు

1. గుజరాత్ టైటాన్స్ – 18 పాయింట్లతో అగ్రస్థానంలో
2. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు – 17 పాయింట్లతో రెండో స్థానంలో
3. పంజాబ్ కింగ్స్ – 17 పాయింట్లతో మూడో స్థానంలో

చివరి ప్లేఆఫ్ స్థానం కోసం ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, మరియు లక్నో సూపర్ జెయింట్స్ పోటీ పడుతున్నారు.

# దౌత్య పరంగా పాక్‌ను ఎండగట్టాలి

తిరుపతి :**నివాస్ న్యూస్ ప్రతినిధి** దౌత్య పరంగా పాక్‌ను ఎండగట్టే ప్రయత్నం చేయాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. ఆదివారం తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో సిపిఐ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్, సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణలు మాట్లాడుతూ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ పై కేంద్రం అనేక ప్రశ్నలకు జవాబు చెప్పాల్సి ఉందన్నారు. ఉన్న పళంగా అగ్రదేశం ప్రకటనతో సీజ్ ఫైర్‌కు కేంద్రం అమోదించడం వెనుక ఇంకా అనేక అనుమానాలు ఉన్నాయన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు



**ములుగు నివాస్ న్యూస్ మే 19**

తెలంగాణ ములుగు జిల్లాలోని తాడ్వాయి వద్ద ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను సందర్శించుకుని తిరిగి వస్తున్న క్రమంలో తాడ్వాయి వద్ద ఆగి ఉన్న ట్రాక్టర్‌ను వెనకనుంచి ఇసుక లారీ ఢీకొట్టింది. దీంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతులు ఖమ్మం జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు.

## హైదరాబాద్ - వైజాగ్ ఈ హైవే ఎక్కితే జస్ట్ 8 గంటల్లోనే




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 19**

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణను కలుపుతూ కేంద్రం నిర్వహిస్తున్న నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే త్వరలోనే ప్రారంభానికి సిద్ధమవుతోంది. ఈ రహదారికి 365 - అని నామకరణం చేశారు. ఆగస్టు 15 నాటికి ఈ హైవేను ప్రారంభించాలని శరవేగంగా ఏర్పాటు చేస్తున్నారు. ఖమ్మం - దేవరపల్లి మధ్య 162 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న ఈ రహదారి మిగిలిన వాటికంటే పూర్తి భిన్నమైనది. పచ్చటి పొలాల మధ్యలో నుంచి ప్రకృతిని ఆస్వాదిస్తూ ప్రయాణం సాగించవచ్చు. ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే పూర్తయితే హైదరాబాద్ నుంచి విశాఖపట్నం మధ్య 125 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. మూడేళ్ల క్రితం ఖమ్మం నుంచి ప్రస్తుత తూర్పుగోదావరి జిల్లాలోని దేవరపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ రహదారి నిర్మాణం చేపట్టారు. దేవరపల్లి - తల్లాడ జాతీయ రహదారి డైమండ్ జంక్షన?/ రెండు కిలోమీటర్ల దూరంలో గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రారంభమవుతుంది. 162 కిలోమీటర్ల దూరం ఉన్న నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ హైవే ను పచ్చటి పొలాల మధ్యలో ఏర్పాటు చేస్తున్నారు. 4609 కోట్ల రూపాయలతో నిర్మించే ఈ రహదారి కోసం 31 గ్రామాల్లో 1996 ఎకరాలను కేంద్ర ప్రభుత్వం సేకరించింది. ఖమ్మం - దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారిని హైదరాబాద్ - విశాఖపట్నం దూరం తగ్గించేందుకు ప్రధానంగా నిర్మిస్తున్నారు. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లాలంటే 676 కిలోమీటర్లు సుమారు 12 గంటల పాటు ప్రయాణించాలి. ప్రధానంగా విజయవాడ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. ఈ కొత్త రహదారి పూర్తయితే విజయవాడ వెళ్లకుండానే సుమారు 125 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. 8 గంటల్లోనే విశాఖ నుంచి హైదరాబాద్ చేరుకోవచ్చు. అలా నాలుగు గంటలు ఆదా అవుతుంది.

## బీరప్ప స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా. మక్తల్ మండలం పరిధిలోని సంఘమండ గ్రామంలో సోమవారము నిర్వహించిన బీరప్ప స్వామి బండారు కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం జరిగినది ఈ సందర్భంగా ఆలయ పూజారులు వారిని ఘనంగా శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ టిఆర్ఎస్ నాయకులు పెద్దలు కొత్త శ్రీనివాస్ గుప్తా పట్టణ పార్టీ అధ్యక్షుడు చిన్న హనుమంతు సంగమండ గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యారెడ్డి శంకర్ రెడ్డి కురువసంఘం నాయకులు ఎల్లలింగ హనుమంతు బాలప్ప లింగప్ప ఎల్ల లింగం నర్సప్ప బీరప్ప తదితరులు పాల్గొన్నారు

## హనుమకొండ కలెక్టర్‌కు గిరిజనుల సమస్యల పరిష్కారానికి సేవాలాల్ సేన వినతి...




**హనుమకొండజిల్లా మే,19నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సేవాలాల్ సేన ప్రతినిధులు హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి సేవాలాల్ సేన హనుమకొండ జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్ నాయకత్వం వహించారు. వినతిపత్రంలో కీలకంగా పేర్కొన్న అంశాలు ఇలా ఉన్నాయికొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా మారుస్తూ చర్యలు తీసుకోవాలి. గ్రామపంచాయతీ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను గిరిజనులకే కేటాయించాలి. తండాల అభివృద్ధికి ప్రత్యేకంగా తండా అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలి. ప్రతి గ్రామపంచాయతీకి సంవత్సరానికి రూ. 1 కోటి నిధులు కేటాయించాలి. నకిలీ విత్తనాలను అరికట్టి, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై సరఫరా చేయాలి. ఈ సందర్భంగా మురళి నాయక్ మాట్లాడుతూ, "గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సేవాలాల్ సేన పోరాటం కొనసాగుతుంది," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్యా రామకృష్ణ నాయక్, విద్యార్థి సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్ నాయక్, వరంగల్ జిల్లా కన్వీనర్ మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు. గిరిజనుల హక్కుల కోసం ఈ చర్యలు కీలకమని నాయకులు పేర్కొన్నారు.

## టిమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన నిర్మాణ పనుల పురోగతి పై సమీక్షా సమావేశానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్......





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే, 19 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

టిమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనులలో ఏవైన సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని, పనులలో తత్సారం ఉండకూడదని, నిర్ణీత గడువులో గా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు, సంబంధిత అధికారులకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం సూచించారు. సోమవారం అల్వాల్ లోని టిమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన నిర్మాణ పనుల పురోగతి పై సమీక్షా సమావేశానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ టిమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనులలో ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అన్నారు. అసుపత్రి పనుల పురోగతి పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సంబంధిత కాంట్రాక్టరు కలెక్టరు వివరించారు. 90 శాతం పనులు పూర్తయ్యాయని ఇంకొకరెండు నెలలో మిగిత నిర్మాణ పనులు పూర్తవుతాయని, కొన్ని చోట్లరీ డిజైన్ వలన కొంత అదనపు నిధులు అవసరమవుతున్నాయని కాంట్రాక్టర్ కలెక్టరుకు వివరించారు. చట్టబద్ధమైన ఆమోదాలు అటవీ శాఖ, ఏ ఏ ఐ, పర్యావరణ అనుమతి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డునిర్మాణానికి ఎన్ ఓ సి జారీ, నిర్మాణం కోసం విద్యుత్ మరియు నీటి కనెక్షన్ పొందబడింది. కాలుష్య నియంత్రణ బోర్డు స్థాపనకు సమ్మతిని జారీ చేసిందని సంబంధిత అధికారులు కలెక్టరుకు వివరించారు. అదేవిధంగాఈ ఆసుపత్రిలో టీచింగ్ ఆసుపత్రి, నర్సింగ్ కాలేజీలు కూడా నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలో ఫర్నిచర్ ఏవిధంగా అందిస్తారని కలెక్టరు అడుడగా, అధునాతన పరికరాలైన మెడికల్ ఎక్విప్ మెంట్, ఆపరేషన్ థియేటర్లు నిర్మించేందుకు అగ్రిమెంట్ లో ఒప్పందం జరిగిందని అదేవిధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని అధికారులు వివరించారు. కొన్ని అంశాలకు అవసరమైన డిఎంఎ అనుమతుల విషయంలో కలెక్టరు సంబంధిత అధికారులతో మాట్లాడుతానని కలెక్టరు తెలిపారు. ఎప్పటివరకు ఆసుపత్రి పనులు పూర్తి చేసి అప్పగిస్తారని కలెక్టరు అడుడగా, డిసంబరు 2025 నాటికి పూర్తి చేసి అప్పగిస్తామని కాంట్రాక్టరు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బిఈఈ వనజ, ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డిఎంఅండ్ హెచ్ఓ ఉమాగౌరీ, అల్వాల్ తహాసీల్దారు రాములు, కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంత రైతులకు సాగునిరు త్రాగు నీరు ఇవ్వకుండా గోదావరి జలలను మైదాన ప్రాంతానికి మంత్రి తరలించుకు పోతే ఊరుకునే ప్రసక్తే లేదు: డా జాడి రామరాజు నేత



**ఏటురునాగారం మండలం నివాస్ న్యూస్. మే 19**

సోమవారం రోజున ఏటూరు నాగారం మండల కేంద్రంలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ ములుగు ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షమా శాఖమంత్రి ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వార్గాల రైతులకు సాగు నీరు త్రాగు నీరు ఇవ్వకుండాగోదావరి జలలను మైదాన ప్రాంతాలకు తరలించుకొని పోవాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదాని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు అదేవిదంగా ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వార్గాల మేధావులు ఉద్యోగ నిరుద్యోగులు ప్రజాసంఘాల కుల సంఘాల నాయకులు కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆలోచించండి పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షమా శాఖమంత్రి ఏటూరునాగారం తడ్వాయి మంగపేట కన్నాయిగూడెం ప్రాంతాలనుఎడారిగా మార్చడానికి ప్రయత్నం చేస్తున్నా ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకులు మాట్లాడక పోవడం బాధాకరమని అన్నారు అదేవిదంగా ములుగు ఎమ్మెల్యే పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షమా శాఖమంత్రి ఏజెన్సీ ప్రాంతాన్ని ఎడారిగా మార్చడం కోసం భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి మైదాన ప్రాంతా రైతులకు సాగునిరు త్రాగు నీరు అందక పోవడం వలన స్థానిక రైతులు తర తరాలుగా అన్యాయానికి గురి అవుతున్నారు కాబట్టి రామప్ప లక్నవరం చెరువులు నింపడం కోసం గోదావరి పై లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించి ములుగు ప్రాంత రైతులకు నీళ్లు ఇవ్వాలని భారీ నీటి పారుదల శాఖమంత్రి ని కలిసి విజ్ఞపతి చేసింది కానీ ఏటూరునాగారం మంగపేట తడ్వాయి కన్నాయిగూడెం ఏజెన్సీ ప్రాంత రైతులకు సాగు నీరు త్రాగు నీరు కావాలని కొరక పోవడానికి ప్రధాన కారణం ఏమిటో ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల రైతులపై పక్షపాత ధోరణి ఎందుకో చెప్పాలని అన్నారు అదేవిదంగా మంత్రి ప్రత్తిపాదన చేసిన చెరువులు రామప్ప నుండి లక్నవరం చెరువుకు నీటిని తరలించడం దేవాదుల పైపులైన్ ద్వారా ఇంచం చెరువు కు గోదావరి నీటిని లిఫ్ట్ చెయ్యాలని రామప్ప చెరువు నుండి పొట్ల పురం లిఫ్ట్ ఇరిగేషన్ 5000వేల ఎకరాలు 5గ్రామాల రైతులకు సాగునిరు త్రాగు నీరు అందించవచ్చు అని వివరంచి చెప్పింది డి బి ఎం జకారం చెరువుకు నీళ్లు మల్లించి జకారం రైతులకు సాగునిరు త్రాగు నీరు అందించి మైదాన ప్రాంత రైతులని అభివృద్ధి చెయ్యొచ్చు అని కోరింది కానీ దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఏటూరు నాగారం తడ్వాయి మంగపేట కన్నాయిగూడెం ఆదివాసీ దళిత బహుజన రైతులు తర తరాలుగా నష్టపోతున్నారని కానీ ఈ ప్రాంతాల్లో ఉన్నా చెరువులను నింపడానికి పైపు లైన్ కావాలని ఎందుకు కోరలేదో ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలని అన్నారు ఒక్కసారి ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ మేధావులు ఆలోచించండి మైదాన ప్రాంతం లోని 5గ్రామాల రైతులు 5000ఎకరాల భూమి కి సాగు నీరు అందలేదాని బాధపడుతున్నా మంత్రి కి ఏజెన్సీ ప్రాంతం లోని మండలాలైనా ఏటూరునాగారం తడ్వాయి మంగపేట కన్నాయిగూడెం మండలలోని 72 గ్రామాల రైతులు సాగు త్రాగు నీరు లేక లక్ష ఎకరాల భూమి సాగు చెయ్యకుండా భూములు బీడు పోతున్నా ఎమ్మెల్యే గా మంత్రి గా ఆదివాసీ దళిత బహుజన వార్గాల రైతులను ఎందుకు పట్టించుకోవడం లేదో చెప్పాలని అన్నారు ఇప్పటికైనా ములుగు ఎమ్మెల్యే తెలంగాణ పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షమా శాఖమంత్రి గోదావరి జలాలు ఏజెన్సీ ప్రాంత రైతులకు ఇవ్వకుండా మైదాన ప్రాంత రైతులకు నీళ్లు తరలించుకు పోతే ఊరుకునే ప్రసక్తే లేదాని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు

## లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మరియు జర్నలిస్ట్ లావుడియా పల్లవి రాజు నాయక్ కి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన బంధుమిత్రులు నాయకులు.

**హనుమకొండ జిల్లా మే 18 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం విలేజ్ లో గ్రామ ప్రజలు మరియు బంజారా నాయకులు కుల సంఘాలు వివిధ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలుపుతూ పూలమాలతో బొకేలతో శాలువులతో సన్మానించడం జరిగింది లావుడియా రాజు నాయక్ పల్లవి దంపతులను లావుడియా శారద రాము నాయక్ తారాబాయి కూతురు జీవన శ్రీ కుమారుడు సేవాగ్ కలిసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఇందులో రెండో డివిజన్ కార్పొరేటర్ లావుడియా అనుష రవి నాయక్ మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎన్ నాయక్ రాష్ట్ర ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ప్రెసిడెంట్ బానోతు వెంకన్న నాయక్ మాజీ జెడ్పిటిసి వీరమ్మ గోపి సింగ్ నాయక్ మాజీ జెడ్పిటిసి సత్యవతి బిక్షపతి నాయక్ బిల్డర్ రవీందర్ నాయక్ సాంబయ్య నాయక్ హేమానాయక్ భూక్య శ్రవణ్ కుమార్ లోక నాయక్ వినోద్ అజ్మీర వెంకట్ సునీల్ నాయక్ కిషోర్ నాయక్ మహిళా సంఘాలు అర్పిత నాయక్ రమాదేవి నరేష్ నాయక్ సునీత బిక్షపతి నాయక్ అందరు ప్రత్యక్షంగా ఫోన్ లో వాట్సాప్ లో పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది లావుడియా వనిత గోవర్ధన్ కళ్యాణ్ శ్రావణ్ లావుడియా విజయ హేమ నాయక్ శ్రీవిద్య శ్రీకాంత్ లంబడ ఐక్యవేదిక జిల్లా ఇన్చార్జి మోహన్ సునీత వెంకటేష్ బిల్డర్ రాధా రాజు నాయక్ భూక్య మౌనిక మురళి పోరిక సుజాత గులాబ్ సింగ్ భారతి చంద్రశేఖర్ విమల జట్ మాల్ సుమ ప్రసాద్ ప్రమోద్ పోరిక వనిత రవినాథ్ ధరణి ధన్ రాజ్ నాథ్ కోర్ర భారతి ధరమ్ సింగ్ అఖిల రాహుల్ నాగార్జున్ వెంకటేష్ లత బోడ బాలమణి రాజేందర్ రజిత



కిరణ్ భవాని కిషోర్ గణపతి సరిత సునీత సునీల్ కుమారి రాజు నాయక్ కల్పన కవిత జైపాల్ సంధ్యా సందీప్ సుజాత ఉదయ్ సింగ్ మమత సంతోష్ సరిత జెల్ సింగ్ అజ్మీర ఆనంద దేవి రవి నాయక్ రజిత రాజన్న మాలోతు సునీత హనుమంతు వేణు కిరణ్ మానస రవి దీపిక రాజేష్ లావణ్య చరణ్ సభావత్ శిరీష రాందాస్ రాజన్న రవి రాధిక బాలు ఝాన్సీ యాకూబ్ రజిత రవీందర్ కిషన్ చంద్రకళ విజయ్ రాజేశ్వరి స్వర్ణ వినోద్ లక్ష్మణ్ బుజ్జి గ్రామ ప్రజలు వివిధ కుల సంఘాల నాయకులు రాజకీయ నాయకులు జర్నలిస్టులు మిత్రులు అందరూ మీ దంపతులకు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దేవుని ఆశీస్సులు మీకు మీ కుటుంబ సభ్యులందరికీ దేవుని ఆశీస్సులు ఉండాలని ఆశీర్వదించడం జరిగింది మాకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకున్న లావుడియా పల్లవి రాజు నాయక్ జర్నలిస్ట్

## మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (66) ఫిర్యాదులు





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే, 19నివాస్ న్యూస్ ప్రతినిధి:-లజిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి ఇంఛార్జి అదనపు కలెక్టరు హరిప్రియ స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (66) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని ఇంఛార్జి అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి అదనపు కలెక్టరు మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంతోనే ఆరోగ్యం: కమిషనర్

**నివాస్ న్యూస్ ప్రతినిధి** పలమనేరు: పారిశుధ్య పరిరక్షణతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని కమిషనర్ ఎన్వి రమణా రెడ్డి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు 'స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్'లో భాగంగా ప్రతి నెలా 3వ శనివారం పారిశుధ్య నిర్వహణను శనివారం నిర్వహించారు. అందులో భాగంగా పలమనేరు పురపాలక సంఘ పరిధిలోని దండపల్లి క్రాస్ రోడ్ లోని 'శ్రీనాథ లేఔట్'లో మొక్కలు నాటి కార్యక్రమాన్ని పురపాలక సంఘ కమిషనర్ ఎన్వి రమణా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పలమనేరు పురపాలక సంఘ ప్రాంగణం లోని 'బాపూజీ ఉద్యానవనం'లో నాగమణి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ శ్రీపురం సీతారామయ్య, పలమనేరు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం, ఇంకుడు గుంతల పునరుద్ధరణ నిర్వహించారు. పెరుగుతున్న వేసవి తీవ్రత దృష్ట్యా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలు, నీటిని పొదుపుగా వాడుకోవాలని, భవన వేడిని తగ్గించడానికి, జీవవైవిధ్యాన్ని ప్రోత్సహించడానికి రూఫ్ టాప్ గార్డెన్‌ను, చెట్ల పెంపకం ప్రోత్సహించడం, తడి చెత్త, పొడి చెత్తను విడి విడిగా ఇవ్వడం, ప్లాస్టిక్, కవర్లు , ప్లాస్టిక్ సంచుల స్థానంలో దుస్తుల సంచులు, కాగితపు గ్లాసులు తదితరాలు ఉపయోగించడం అవగాహన కల్పించారు. నాగమణి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ శ్రీపురం సీతారామయ్య పారిశుధ్య కార్మికులకు వాటర్ బాటిల్స్, గొడుగులు, మొక్కలు పంపిణీ చేశారు. యుపిహెచ్‌సి డాక్టర్ల ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. అనంతరం దాత శ్రీపురం సీతారామయ్యను సన్మానించారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం!

గిద్దలూరు : మానసిక ఉల్లాసానికి చదువుతోపాటు క్రీడల్లో పాల్గొనాలని విశ్రాంత ఉప విద్యాశాఖ అధికారి ఎం కాశీశ్వరరావు అన్నారు. ఆది వారం పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతుల శిబిరాన్ని సందర్శించిన ఆయన పిల్లలకు శిక్షణ ఇస్తున్న పాటల పోటీలు, చదరంగం, జనరల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ గ్రామర్ వంటి పరిశీలించిన అనంతరం ఆయన చిన్నారులతో మాట్లాడారు. విద్యార్థు లు చదువుతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని, విద్యార్థులు వేసవి సెలవులను వృథాగా కాలయాపన చేయకుండా ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి 11 వరకు జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరాలను వినియోగించుకోవడం ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు ప్రసన్నకుమారి, రామిరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు సాయి పాల్గొన్నారు.

# రక్తదాతలు మరొకరికి ప్రాణదాతలు అభినందించిన ముఖ్య అతిథులు



నివాస్ న్యూస్ కొత్తగూడెం

కొత్తగూడెం బస్టాండ్ ఎదురుగా శ్రీ శారద విద్యాలయం స్కూల్ నందు యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సభ్యులు క్లబ్ నేషనల్ ఫౌండర్, ప్రెసిడెంట్ జె బి బాలు మరియు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు.ఈ రక్త దాన శిబిరంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొత్తగూడెం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మరియు ఫ్లోర్ లీడర్ సౌత్ సెంటర్ రైల్వే బోర్డు డి.ఆర్ యు.సి.సి మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఆర్టీవో మెంబర్ బి.జోషి మరియు జిల్లా రోడ్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్స్ ఆర్. టి .ఓ.లు వెంకట పుల్లయ్య,వెంకటరమణలు మాట్లాడుతూ రక్తదానం చేసి మరొకరి ప్రాణాలు కాపాడటం మహా కార్యమని, సేకరించిన రక్తాన్ని కొత్తగూడెం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన దాతలకు ప్రశంస పత్రాలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ గౌరవ సలహాదారుడు లగడపాటి రమేష్, ప్రధాన కార్యదర్శి గుండపనేని సతీష్, సభ్యులు ఎం.బాలు నాయక్, కమలాకర్,జుబ్బు,రాజేష్, రాజు,శారద,మరియు సామాజిక సేవా కార్యకర్తలు, శారద కుటీర్ ప్రిన్సిపాల్, మెడికల్ సిబ్బంది, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా లో డ్రైవర్ పోస్టులకు దరఖాస్తులు!



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 19

హైడ్రాలో డ్రైవర్లుగా పనిచేసేందుకు తెలంగాణ జిల్లాల నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో యువత హైదరాబాద్ కు చేరుకున్నారు. అవుట్సో ర్సింగ్ విధానంలో 200 డ్రైవర్ పోస్టులను భర్తీ చేసేందుకు ఇటీవల హైడ్రా నోటిఫికేషన్ జారీ చేసింది, దీంతో హైదరాబాద్‌లోని హైడ్రా సంస్థలో ప్రకటించిన డ్రైవర్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు నిరుద్యోగ యువత భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ ఉద్యోగాలు ఆధ్వర్యం లోని వివిధ విభాగాలలో 200 ఖాళీలను భర్తీ చేసేం దుకు ఇటీవల నోటిఫికేషన్ విడుదల అయింది. ఈ పోస్టులన్నీ విపత్తు నిర్వహ ణ, ప్రభుత్వ ఆస్తుల పర్య వేక్షణ వంటి విభాగాలకు చెందిన వాహనాలు నడప డానికి సంబంధించినవిగా సమాచారం. ఈ ఉద్యోగాలకు డ్రైవింగ్ లైసెన్స్, సంబంధిత డ్రైవిం గ్ అనుభవంతో పాటు గత సంవత్సరం స్వల్ప మార్కులతో కానిస్టేబుల్ ఉద్యోగాలకు దూరమైన అభ్యర్థులు మాత్రమే దీనికి అర్హులుగా హైడ్రా పేర్కొంది. అందులో భాగంగా తెలం గాణ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ఇచ్చిన నివేదికలో పేర్లు ఉన్నవారి దరఖాస్తు లు మాత్రమే సిబ్బంది స్వీకరించారు. కాగా ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేందుకు వేల సంఖ్యలో నిరుద్యోగులు హైదరాబాద్ లోని హైడ్రా కార్యాలయానికి క్యూ కట్టడం గమనార్హం.

# తెలంగాణలో భారీగా డీఎస్పీలు బదిలీ




హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 19

తెలంగాణ పోలీస్ఐశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో భారీగా డీఎస్పీలను బదిలీ చేసింది. మొత్తం 77 మందిని బదిలీ చేస్తూ డీజీపీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. జగిత్యాల డీఎస్పీగా వెంకటస్వామి, బాలానగర్ ఏసీపీగా నరేశ్ రెడ్డి, శంషాబాద్ ఏసీపీగా శ్రీకాంత్ గౌడ్, మాదాపూర్ ఏసీపీగా సీహెచ్ శ్రీధర్, చిక్కడపల్లి ఏసీపీగా శ్రీకాంత్, మేడ్చల్ ఏసీపీగా శంకర్ రెడ్డి సహా మొత్తం 77మందిని డీజీపీ బదిలీ చేశారు.

# నటి శిల్పా శిరోద్కర్ కు కరోనా వైరస్?



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 19

సూపర్‌స్టార్ మహేశ్ బాబు కుటుంబంలో కరోనా వైరస్ కలకలం రేపింది. ఆయన సతీమణి నమ్రతా శిరోద్కర్ సోదరి, ఒకప్పటి ప్రముఖ బాలీవుడ్ నటి శిల్పా శిరోద్కర్‌కు కోవిడ్-19 పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు తెలిసింది ఈ విషయాన్ని శిల్పా స్వయంగా తన సోషల్ మీడియా ఖాతా ద్వారా వెల్లడించారు. ప్రస్తుతం దుబాయ్‌లో నివసిస్తున్న ఆమె, తనకు వైరస్ సోకినట్లు అభిమానులకు తెలియజేస్తూ, అందరూ సురక్షితంగా ఉండాలని, తప్పనిసరిగా మాస్క్‌లు ధరించాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా కరోనా మహమ్మారి మరోసారి పంజా విసురుతోంది. ముఖ్యంగా సింగపూర్, హాంకాంగ్, చైనా, థాయి లాండ్ వంటి ఆసియా దేశాల్లో కోవిడ్ కేసులు గణనీయంగా పెరుగుతు న్నట్లు వార్తలు వస్తున్నాయి. సింగపూర్‌లో రోజువారీ కేసుల సంఖ్య రెండు వేలు దాటుతుండగా హాంకాంగ్‌లో ఆసుపత్రులు రోగులతో నిండిపోతున్నా యని,సమాచారం. చైనాలోని కొన్ని నగరాల్లో మళ్లీ లాక్‌డౌన్ దిశగా అడుగులు పడుతున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో దుబాయ్‌లో ఉంటున్న శిల్పా శిరోద్కర్‌కు కోవిడ్ సోకడం సినీ వర్గాల్లో కొంత ఆందోళన కలిగి స్తోంది.


# ఆధ్యాత్మికత సరస్వతి పుష్కరాలకు 35 కోట్లు ఖర్చు చేయడం ఏంటి? కేంద్ర మంత్రి బండి సంజయ్



భూపాలపల్లి జిల్లా నివాస్ న్యూస్ మే 19

సరస్వతి పుష్కరాల సందర్భంగా గోదావరి ప్రాణహిత అంతర్వాహినిగా సరస్వతీ కలయికతో ప్రఖ్యాతిగాంచిన త్రివేణి సంఘమంలో కేంద్ర హెూం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్, ఈరోజు మధ్యాహ్నం పుణ్యస్నానం ఆచరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే పుష్కారాల స్నానం చేయడం చాలా సంతోషం గా ఉందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద పుష్కర పండగకు విడుదల చేసిన 35 కోట్ల రూపాయ లు ఏర్పాట్లకు సరిపోవన్నారు. యూపీ రాష్ట్రంలో కుంభమేళా కు 50 కోట్ల మందికి బీజేపీ ప్రభుత్వం సరిపడ నిధులు విడుదల చేసి ఘనంగా నిర్వహించిం దని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. పుష్కరాలను కుంభ మేళ తరహాలో కోట్లాది మందిని తరలించి ఘనంగా నిర్వహించే వాళ్ళమని చెప్పారు. అందాల పోటీలకు రూ. 300 కోట్లు విడుదల చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్యాత్మికతకు రూ. 35 కోట్లు వెచ్చించడం ఏంటి? అని ప్రశ్నించారు. పుష్కరాలను ఈ ప్రాంతానికి పరిమితి చేయడం పద్ధతి కాదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. వచ్చే పుష్కరాలకు ఎక్కువ బడ్జెట్ విడుదల చేసి ఘనంగా నిర్వహించాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగడంతో కాళేశ్వరానికి చెడ్డపేరు వచ్చిందని. పుష్కరాలతోనైన మంచి పేరురావాలని ఆశాభావం వ్యక్తంచేశారు. ముక్తీశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి గత ప్రభుత్వం కోట్లు వెచ్చించిన నిధులు విడుదల చేయలేదని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన రూ. 200 కోట్ల హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# పాక్తో లింక్స్ ఇప్పటివరకు 8 మంది అరెస్ట్



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 19

పాక్తో సంబంధాలున్నవారు ఒక్కొక్కరుగా బయటపడుతున్నారు. ఇప్పటివరకు పోలీసులు 8 మందిని అరెస్ట్ చేశారు. హరియాణాలో నలుగురు, పంజాబ్లో ముగ్గురు, UPలో ఒకరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వీరిలో యూట్యూబర్ జ్యోతి, విద్యార్థి దేవేందర్ సింగ్, సెక్యూరిటీ గార్డ్ నౌమన్ ఇలాహీ, వ్యాపారి షహజాద్, ముర్తాజా అలీ, అర్మాన్, గజాలా, యామిన్ ఉన్నారు. వీరంతా పాక్ ISIకి సాయం చేస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

# ఇంటికొక రక్త దాతలను తయారు చేయడమే ఇన్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ గ్రూప్ లక్ష్యం: జెబి బాలు

## కొత్తగూడెంలో మెగా రక్తదానం శిబిరంలో మహిళాలు రక్తదానం

నివాస్ న్యూస్ కొత్తగూడెం

ఈ వేసవి కాలంలో ప్రమాదాలకు గురైన వారికి అనారోగ్యంతో ఉన్నవారికి రక్తం దొరకడం చాలా ఇబ్బందిగా మారింది. ప్రభుత్వ ఆసుపత్రుల సైతం సమయానికి అవసరం ఉన్న బ్లడ్ గ్రూపు దొరకక సామాన్యులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండర్ ప్రెసిడెంట్ జె బి బాలు మరియు క్లబ్ సభ్యులు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు సోమవారం నాడు కొత్తగూడెంలోని ఓ పాఠశాలలో ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ జెబి బాలు ఆధ్వర్యంలో మేఘ రక్తం శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దాతల నుండి సేకరించిన రక్తాన్ని కొత్తగూడెం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... రక్తదానం మహాదానం.. రక్తదాతలు మరోకరికి ప్రాణదాతలు అని అన్నారు. ప్రతి మూడు నెలలు దాటిన తర్వాత రక్తం ఇవ్వవచ్చని... రక్తం తయారీ ఒక సెలయేరు లాంటిదని వక్తలు అన్నారు. ఈ శిబిరంలో మహిళలు రక్తదానం చేయడం స్పెషల్ ఎట్రాక్షన్ గా మిగిలింది. మహిళలు రక్తదానం చేయడానికి ముందుకు రావడం పట్ల పలువురు ప్రముఖుల అభినందించారు చాలామంది రక్తదాతలు కావాలని సహాయం అడుగుతారని... మేము కూడా రక్తదానం చేస్తామని ముందుకు రావడానికి సంకోచిస్తున్నారు. ప్రతి ఇంట్లో ఒక రక్తదానం తయారు చేయడమే ఈ క్లబ్బు లక్ష్యమని చైర్మన్ బాలు అన్నారు. రక్తదాన శిబిరానికి మంచి స్పందన రావడం పట్ల అందరు సంతోషం వ్యక్తం చేశారు.అత్యవసర సమయాల్లో ప్రజల ప్రాణాలను కాపాడటమే కాకుండా, రక్తదానం వ్యక్తులు



ఆరోగ్యంగా ఉండటానికి కూడా సహాయపడుతుందని క్లబ్బు గౌరవ ముఖ్య సలహాదారులు ఎం.వి.ఐ వెంకట పుల్లయ్య అన్నారు అన్నారు. ఈ రక్త దాన శిబిరంలో ముఖ్య అతిథులుగా కొత్తగూడెం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మరియు ఫ్లోర్ లీడర్ సౌత్ సెంటర్ రైల్వే బోర్డు డి.ఆర్ యు.సి.సి మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఆర్టీవో మెంబర్ బి.జోషి మరియు జిల్లా రోడ్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్స్ ఆర్. టి .ఓ.లు వెంకట పుల్లయ్య, వెంకటరమణ, యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ గౌరవ సలహాదారుడు లగడపాటి రమేష్ చంద్,ప్రధాన కార్యదర్శి గుండపనేని సతీష్,క్లబ్ పి ఆర్ ఓ ఎం.బాలు నాయక్, హనుమాన్ జిమ్ బ్లడ్ ఫౌండర్ కమలాకర్, జుబ్బు,రాజేష్,రాజు,శారద,రవి, మరియు సామాజిక సేవా కార్యకర్తలు, శారద కుటీర్ ప్రిన్సిపాల్,మెడికల్ సిబ్బంది,డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాప్ కోసం పని చేస్తూ బయటపడ్డ 11 మంది గూఢచారి

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 19

యూట్యూబర్ జ్యోతి నుంచి విద్యార్థి దేవేంద్ర వరకు11 మందిపై దేశ ద్రోహం కేసు తల్లి పాలు తాగి రొమ్ము గుద్దినట్లు.. తమ స్వార్థం కోసం తల్లిలాంటి దేశానికి ద్రోహం చేస్తున్న వాళ్లు ఎక్కువయిపోయారు. యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాతో మొదలుపెడితే.. ఇప్పటి వరకు పాక్ కోసం పని చేస్తున్నట్లు భావిస్తున్న 11 మంది గూఢాచారులు బయటపడ్డారు. భారత్, పాక్ యుద్ధం తర్వాత పోలీసులు, నిఘా వర్గాలు, ఇతర అధికారుల చేతికి వీరు చిక్కారు. వీరంతా హర్యానా, పంజాబ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వారు కావటం గమనార్హం. ఆ 11 మంది గురించిన వివరాల్లోకి వెళితే..

1) జ్యోతి మల్హోత్రా

జ్యోతి మల్హోత్రాది హర్యానాలోని హిసర్. 33 ఏళ్ళ జ్యోతికి సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. ట్రావెలింగ్ వీడియోలు చేస్తూ ఉంటుంది. యూట్యూబ్‌లో ట్రావెల్ విత్ జో పేరిట ఛానల్ ఉంది. ఢిల్లీలోని పాకిస్తాన్ హై కమిషన్‌కు చెందిన డానిష్ అనే ఉద్యోగితో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయంతో పాకిస్తాన్ కోసం గూఢాచారిగా పని చేయటం మొదలెట్టింది.

2) దేవేంద్ర సింగ్ దిల్హన్

పంజాబ్‌లోని మస్థఫర్‌కు చెందిన దేవేంద్ర సింగ్ దిల్హన్ పాటియాల లోని ఖల్స కాలేజీలో ఎంఏ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. కొన్నేళ్ల క్రితం ఇతడికి పాకిస్తాన్ ఇంటెలిజెన్స్, ఐఎస్ఐలతో పరిచయం అయింది. అప్పటినుంచి భారత్‌కు వ్యతిరేకంగా పని చేస్తున్నాడు. మే 12వ తేదీన తన ఫేస్‌బుక్ ఖాతాలో పిస్టోళ్లు, గన్నుల ఫొటోలు పెట్టి అరెస్ట్ అయ్యాడు. పోలీసుల విచారణలో పాకిస్తాన్ కోసం పని చేసినట్లు ఒప్పుకున్నాడు.

3) తారిఖ్

తారిఖ్‌ది హర్యానాలోని కంగర్కా గ్రామం. పాకిస్తాన్ కోసం గూఢచర్యం చేస్తున్నాడన్న కారణంతో హర్యానా పోలీసులు, కేంద్ర నిఘా వర్గాలు సంయుక్తంగా కలిసి అతడ్ని అదుపులోకి తీసుకున్నాయి.

4) అర్మన్

23 ఏళ్ల అర్మన్ భారత్, పాకిస్తాన్ యుద్ధం సమయంలో భారత దేశానికి సంబంధించిన విషయాలను పాకిస్తాన్‌కు చేరవేశాడు. హర్యానాలోని నోహ్‌లో ఇతడ్ని అరెస్ట్ చేశారు.

5) నౌమన్ ఇల్లహి

24 ఏళ్ల నౌమన్ ఇల్లహిది ఉత్తర ప్రదేశ్‌లోని కైరానా. నౌమన్ హర్యానాలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు.




ఇతడు పాకిస్తాన్ ఐఎస్ఐతో సంబంధం పెట్టుకున్నాడు. పాకిస్తాన్‌కు సమాచారం అందించిన ప్రతీసారి డబ్బులు వచ్చేవి. అవి అతడి బావ మరిది అకౌంట్‌లో పడేవి.

6) షహజాద్

ఉత్తర ప్రదేశ్‌లోని మొరాదాబాద్‌కు చెందిన షహజాద్ పాకిస్తాన్, భారత్ సరిహద్దు ప్రాంతాల్లో వస్తువుల్ని అక్రమ రావాణా చేస్తుంటాడు. పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీతో సంబంధం పెట్టుకున్నాడు. నిన్న కూడా దేశానికి సంబంధించిన సమాచారాన్ని పాకిస్తాన్‌కు చేరవేశాడు. దీంతో ఉత్తర ప్రదేశ్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అతడ్ని అరెస్ట్ చేసింది.

7) మహ్మద్ ముర్తాజా అలీ

మహ్మద్ ముర్తాజా అలీ పాకిస్తాన్‌కు చెందిన ఐఎస్ఐతో కలిసి పని చేస్తున్నాడు. పాకిస్తాన్ కోసం పని చేయటం కోసం ఏకంగా ఓ మొబైల్ యాప్‌ను తయారు చేశాడు. గుజరాత్ పోలీసులు ఇతడ్ని అరెస్ట్ చేశారు.

8) గజాలా

పంజాబ్‌కు చెందిన ఈమె పాకిస్తాన్‌కు డబ్బులు చేరవేస్తూ ఉండేది. ఈమెది పంజాబ్‌లోని మలెర్‌కోట్ల.

9) యామిన్ మహ్మద్

పాకిస్తాన్ ఇతడ్ని విభిన్నమైన పనులు చేయడానికి ఎంపిక చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న పంజాబ్ పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు.

10) సుఖ్‌ప్రీత్ సింగ్

పంజాబ్లోని గుర్‌దాస్‌పూర్‌కు చెందిన సుఖ్‌ప్రీత్ సింగ్‌ను పాకిస్తాన్ కోసం గూఢాచారిగా పని చేస్తున్నట్లు గుర్తించారు. పంజాబ్ పోలీసులు ఇతడ్ని అరెస్ట్ చేశారు.


11) కరన్‌బీర్ సింగ్

పంజాబ్‌కు చెందిన కరన్‌బీర్ సింగ్‌కు నేరుగా ఐఎస్ఐతోటే సంబంధాలు ఉన్నాయి. ఇతడు భారత ఆర్మీకి చెందిన కీలక సమాచారాన్ని ఐఎస్ఐకి చేరవేసినట్లు తేలింది. పంజాబ్ పోలీసులు గుర్‌దాసపూర్‌లో ఇతడ్ని అరెస్ట్ చేశారు.

# గోవింద నామస్మరణతో మార్మోగిన పెన్నోబిలం

నివాస్ న్యూస్ ప్రతినిధి

ఉరవకొండ : మండలంలోని పెన్నోబిలం క్షేత్రం శనివారం సాయంత్రం గోవింద నామస్మరణతో మార్మోగింది. లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అశేష జనవాహిని మధ్య బ్రహరథోత్సవం నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా తెల్లవారుజాము నుంచే స్వామివారి మూల విరాట్‌కు విశేష పుష్పలంకరణ, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం అందంగా అలంకరించిన ఉత్సవ విగ్రహాలను ఇఒ ఆలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు,అర్చకులు ద్వారాకనాథ్, బాలాజీ స్వామి, గుండురావు, ఇతర బ్రాహ్మణుల ఆధ్వర్యంలో పల్లకిలో ఉరిగింపుగా తీసుకెళ్లి రథంలో కొలువుదీర్చారు. అక్కడ ప్రత్యేక పూజల అనంతరం ఉదయం బ్రాహ్మణ సంఘం మడుగు తేరును కొంత దూరం లాగారు. సాయంత్రం ప్రత్యేక



పూజల చేసి రథాన్ని లాగారు. రథాన్ని లాగేందుకు భక్తులు పోటీ పడ్డారు. ఈ సందర్భంగా 'శ్రీలక్ష్మీ నారసింహా స్వామి గోవిందా గోవింద' అంటూ భక్తులు స్వామి నామస్మరణ చేస్తూ పులకించిపోయారు. రథోత్సవ కార్యక్రమానికి అనంతపురం జిల్లా నుంచే కాకుండా కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి భక్తులు అధికంగా వచ్చారు. ఎలాంటి ఘటనలు జరగకుండా ప్రత్యేక బందాల ద్వారా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి కేశవ్‌లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ప్రభుత్వం తరపున మంత్రి పయ్యావుల కేశవ్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ముందుగా లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్‌బాబు, ఆలయ అర్చకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# ఉచిత బస్సు.. ఏపీకి ఏటా రూ. 3,182 కోట్లు అదనపు భారం!




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 19**

ఉచిత బస్సు.. ఏపీకి ఏటా రూ. 3,182 కోట్లు అదనపు భారం! ఏపీలో ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించనున్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే, ఈ పథకం వల్ల ప్రభుత్వంపై ఏటా రూ.3,182 కోట్ల మేర భారం పడనుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం బస్సుల్లో ప్రయాణికుల ఆక్యుపెన్సీ రేషియో (ఓఆర్) 69 శాతం ఉండగా, అది 94 శాతానికి చేరుకుంటుందని అధికారులు భావిస్తున్నారు.

# అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌కు క్యాన్సర్?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 19**

ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించిన బైడెన్ కార్యాలయం తాజాగా నిర్వహించిన వైద్య పరీక్షల్లో బైడెన్‌కు క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ అయినట్లు వెల్లడి జో బైడెన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.

# లష్కరే తోయిబా టెర్రరిస్ట్ సైఫుల్లా ఖలీద్ హతం!




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 19**

లష్కరే తోయిబా ప్రధాన ఉగ్రవాది పాకిస్థాన్‌లో హతం భారత్‌లోని నాగ్‌పూర్, రాంపూర్, బెంగళూరులో దాడులకు అతడే సూత్రధారి ఆపరేషన్ సిందూర్ అనంతరం సైఫుల్లాకి భద్రత కల్పించిన పాక్ ప్రభుత్వం పాక్‌లోని సింధ్ రాష్ట్రంలో గుర్తు తెలియని వ్యక్తులు జరిపిన కాల్పుల్లో సైఫుల్లా మృతి చెందినట్టు సమాచారం.

# కాళేశ్వరం విచారణ కమిషన్ గడువు పెంపు




**భూపాల్ పల్లి జిల్లా నివాస్ న్యూస్ మే 19**

కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ చేస్తున్న కమిషన్ గడువును ప్రభుత్వం మరోసారి పొడిగించింది. గడువును మరో 2 నెలలపాటు (జులై ఆఖరు వరకు) పెంచుతూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలకు సంబంధించిన లోపాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గత ఏడాది నుంచి విచారణ చేస్తున్న సంగతి తెలిసిందే.

# రాజకీయాలకు అతీతంగా మహిళా కమిషన్

## త్వరలో నూతన వెబ్‌సైట్ ప్రారంభం : శైలజ



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

మంగళగిరి రూరల్ (గుంటూరు జిల్లా) : మహిళా సాధికారతే ధ్యేయంగా పనిచేస్తూ, సమాజంలో మహిళలపై జరుగుతున్న వివిధ రకాల దాడులను, అఘాయిత్యాలను నిరోధించేందుకు కృషి చేస్తానని డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. సోమవారం మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ కార్యాలయంలో కమిషన్ చైర్‌పర్సన్‌గా ఆమె బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ..రాజకీయాలకు అతీతంగా మహిళా కమిషన్ పనిచేస్తుందన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ఏ పార్టీ వారు అయినా తనకు ఫిర్యాదులు ఇవ్వవచ్చన్నారు. గతంలో తమ వద్ద నమోదైన పలు సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని, అవసరమైతే వాటిని జాతీయ మహిళా కమిషన్ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. సోషల్ మీడియా వేదికగా ఎవరైనా మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే వారిపై శాఖపరంగా కఠినమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని, మహిళలు తమపై జరుగుతున్న దాడులను నేరుగా తమ దృష్టికి తీసుకువచ్చేందుకు తమ శాఖ ద్వారా నూతన వెబ్‌సైట్ ప్రారంభించనున్నామని తెలిపారు.

# ఉద్యోగాలు అందించే స్థాయికి ఎదగాలి



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

కడప అర్బన్ : నేటి యువత ఉద్యోగం అందుకునే స్థాయి నుంచి అందించే స్థాయికి ఎదగాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని బిసి సంక్షేమ శాఖ మంత్రి, కడప జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఎస్ సవిత పేర్కొన్నారు. కడప నగరంలోని ఆర్ట్స్ కాలేజీ సమీపంలో సోమవారం "స్టార్టప్ కడప ఎంట్రప్రెన్యూర్‌షిప్ సెంటర్" నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలంటే ప్రతి ఇంటి నుంచి ఒక స్టార్ట్ అప్ ఎదగాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఇలాంటి స్టార్ట్ ఆప్ కడప కార్యక్రమాన్ని మన జిల్లాలో ప్రప్రథమంగా ఏర్పాటు కావడం మన అదష్టమన్నారు. దేశ, విదేశాల్లో స్థిరపడిన కడప జిల్లా వాసుల సహకారంతో, వారిని అనుసంధానం చేసుకుని ఈ స్టార్ట్ అప్ హబ్‌ను ముందుకు తీసుకువెళ్తామని అన్నారు. 25,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు అంతస్తులతో, పిఇబి టెక్నాలజీ ఆధారంగా ఈ స్టార్ట్ అప్ కేంద్ర భవన నిర్మాణం చేపడతారని పేర్కొన్నారు. స్టార్టప్ కడప కేంద్రం యువతలో నైపుణ్యాలను పెంపొందిస్తూ, నూతన ఆవిష్కరణను ప్రోత్సహించడమే కాక, ఆలోచనలను అభివద్ధి చెందిన వ్యాపారాల వరకు అన్ని దశల్లో స్టార్టప్‌లకు మద్దతు అందించే లక్ష్యంతో ముందుకెళ్తుందన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, వృత్తిపరమైన వర్క్‌స్పేస్‌లు, సహకార వాతావరణం వంటి అంశాలతో యువతకు అవసరమైన అన్ని వనరులు కేంద్రం అందించనుందన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ శ్రీధర్, కడప, కమలాపురం ఎమ్మెల్యేలు ఆర్ మాధవి, పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, జెసి అదితిసింగ్, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూరం విజయవంతమైన సందర్భంగా జయహో భారత్ అంటూ భారీ ఎత్తున ర్యాలీ







**నెల్లూరు జిల్లా నివాస్ న్యూస్ మే 19**

నెల్లూరు జిల్లా, కావలి పట్టణంలో ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా గుర్రం పెట్రోల్ బాంక్ నుంచి ఐ లవ్ కావలి ఐకాన్ సెంటర్ వరకు స్థానిక శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆర్డీఓ వంశీ కృష్ణ, డీఎస్పీ శ్రీధర్, కమిషనర్ శ్రావణ్ కుమార్, తహసిల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో శ్రీదేవి లతో కలిసి తీరంగా ర్యాలీ నిర్వహిచారు. ఈ ర్యాలీకి కూటమి సభ్యులతో పాటు అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, మాజీ సైనికులు, స్థానిక ప్రజలు వేల సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాలతో జయహో భారత్ మాత అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రముఖలను సమర్ధవంతంగా ఎదుర్కొన్న ప్రధానమంత్రి మోడీకి అభినందనలు తెలిపారు. ఈ పాకిస్తాన్ విగ్రహం ముకులను ఇంకా పూర్తిస్థాయిలో అంతమొందించాలని ఆయన కోరుకుంటున్నామన్నారు. ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన భారతీయులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు... భారతీయుల యువత దేశ రక్షణ కోసం ముందుండాలని కోరారు.

# "మద్యం మాఫియా ముసుగులో నారాయణఖేడ్..!

## బెల్ట్ షాపుల దుర్నీతిపై అధికారుల మౌనమే..?"






**నారాయణఖేడ్, నివాస్ న్యూస్, మే 19:**

తెలంగాణ-కర్ణాటక సరిహద్దులో ఉన్న నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కరస్ గుత్తి వద్ద ఉన్న వైన్స్ షాప్, ప్రస్తుతం మద్యం మాఫియాకు ప్రధాన కేంద్రంగా మారింది. ఈ వైన్స్ షాప్ యాజమాన్యం మండలంలోని పలు గ్రామాల్లో బెల్ట్ షాపులను ఏర్పాటు చేసి, నేరుగా అక్రమంగా మద్యం సరఫరా చేస్తూ, యువతను మత్తు భూతానికి గురిచేస్తోంది. అధికారుల సమక్షంలోనే ఈ దందా సాగుతుండటమే ప్రజల్ని కలవరపెడుతోంది.

పాత స్టాక్‌కు కొత్త రేటు..!

యజమానుల ధీమా భాష్యం:

తెలంగాణ ప్రభుత్వం మద్యం ధరలు పెంచినప్పటికీ, ఈ వైన్స్ షాప్ యాజమాన్యం పాత స్టాక్‌ను కూడా కొత్త ధరలకు విక్రయిస్తోంది. దీనిపై ఎవరైనా ప్రశ్నించగానే, "ఇష్టమైతే తీసుకో, లేకపోతే పో" అనే భయానక ధీమాతో సమాధానం ఇస్తున్నారు. ఇది ప్రభుత్వ నిబంధనలకు సూటిగా విరుద్ధమైందే కాక, వినియోగదారులపై భౌతిక, మానసిక దాడికే సమానం.

బాల కార్మికులతో వ్యాపారం- చట్టాల పైనే ఆట:

ఈ షాపుల్లో చిన్నారులు పనిచేస్తున్న వాస్తవాన్ని అధికారులు కూడా పట్టించుకోవడం లేదు. ఇది పిల్లల హక్కులను దుర్వినియోగం చేయడమే కాక, చట్టాల పైనే నీచంగా నడక వేయడమే. మద్యం విక్రయంలో బాల కార్మికులను నిమగ్నం చేయడం శ్రమ నియమాల ఉల్లంఘనకు పరాకాష్ఠ.

బెల్ట్ షాపుల దోపిడీ ధరలు - ప్రజల శ్వాస మీద భారంగా:

వైన్ షాప్ నుంచి బెల్ట్ షాపులకు సరఫరా ధరలు తక్కువగా ఉన్నప్పటికీ, అక్కడ ప్రజల దగ్గర మద్యాన్ని భారీ ధరలకు అమ్ముతున్నారు. క్వార్టర్ రూ.30- 40, ఆఫ్ రూ.60-80, ఫుల్ రూ.120-180 వరకూ వసూలు చేస్తున్నారు. ఇది నిత్యం కష్టపడే కుటుంబాలపై ఆర్థిక భారం మోపడం కాదు మరేం?

ప్రతిరోజూ మత్తులో పడే యువత - మూతపడుతున్న కుటుంబాలు:

గ్రామాల్లో తెల్లవారక ముందే బెల్ట్ షాపులు తెరుచుకుంటున్నాయి. యువత రోడ్డుపైనే మద్యం తాగి పడిపోతున్నారు. ఓనిమాట - టీ తాగిన చోట ఇప్పుడు తాగుతూనే పడిపోయే యువతరం కనిపిస్తోంది. దీని ప్రభావంగా ఆరోగ్య హానితో పాటు కుటుంబాలు విడదీయబడి తీవ్రంగా నష్టపోతున్నాయి.

అధికారుల మౌనం - మాఫియాకు అనుకూలమా?:

ఎక్సైజ్, పోలీసులు మామూల్ల మత్తులో మునిగి ఉండటంతో బెల్ట్ షాపులు నిర్భయంగా నడుస్తున్నాయి. ప్రజలు ఎన్ని ఫిర్యాదులు చేసినా స్పందన శూన్యం. ఇది మద్యం మాఫియాకు మౌన మద్దతుగా భావించక మరేం?

ప్రజల డిమాండ్ - బెల్ట్ షాపులకు చెక్ పెట్టండి:


ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించకపోతే, గ్రామాల యువత నశన బాటలోకి వెళ్లే ప్రమాదం ఉంది. ప్రజలు స్పష్టంగా డిమాండ్ చేస్తున్నారు - బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వైన్స్ షాప్ యజమానులపై కేసులు నమోదు చేయాలని, బాల కార్మికులను తప్పించాలంటూ గళమెత్తుతున్నారు.

ఈ నివేదికను పరిగణనలోకి తీసుకుని జిల్లా కలెక్టర్, ఎక్సైజ్, పోలీసు అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని **"నివాస్ న్యూస్" ప్రజల తరపున డిమాండ్ చేస్తోంది.**

# భారత్ లోఆశ్రయం ఇవ్వలేం తేల్చి చెప్పిన సుప్రీంకోర్టు తీర్పు

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 19**





భారత్ లో తమకు ఆశ్రయం కల్పించాలని కోరుతూ శ్రీలంక శరణార్థులు దాతలు చేసిన పిటిషన్ దేశ అత్యున్నత న్యాయస్థానం మైన సుప్రీంకోర్టు కొట్టివేసింది శరణార్థులకు భారత్ లో స్థానం లేదని తక్షణమే దేశాన్ని వీడి వెళ్లిపోవాలని ఆదేశించింది ఇప్పటికే దేశంలో జనాభా 140 కోట్లకు పెరిగిందని ఈ జనాభాతోనే తాము సతమవుతున్నామని పేర్కొంది. విదేశీయులకు ఆశ్రయం ఇవ్వడానికి ఇదేమి ధర్మసత్రం కాదు. వేరే ఏ దేశానికైనా వెళ్లిపోండి అని సూచనలు చేసింది ఆర్టికల్ 19 కింద స్థిరపడే హక్కు భారత పౌరులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపింది. ఇదిలా ఉండగా.. మూడేళ్ల క్రితం శ్రీలంకలో ఆర్థిక సంక్షోభం ఏర్పడింది. కరోనా వ్యాప్తి తర్వాత ఆ దేశ ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారింది. నిత్య అవసరాల ధరలు సైతం వందల రెట్లు పెరిగిపోవడంతో ఆ దేశ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఆ సమయంలో శ్రీలంక శరణార్థులు మనదేశంలోకి వచ్చారు. తీర ప్రాంతాల గుండా భారత్ లోకి ఎంటర్ అయి ఇక్కడే తీరనివాసం ఏర్పరచుకొని జీవిస్తున్నారు, అయితే ప్రస్తుతం భారత్ పాక్ మధ్య నెలకొన్న ఉద్విక్తతల నేపథ్యంలో ఇతర దేశాల నుంచి భారతకు వచ్చిన శరణార్థులందరిని కేంద్రం వెనక్కి పంపిస్తుంది. ఈ క్రమంలోనే తమకు ఇక్కడ ఆశ్రమం ఇచ్చేలా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలని శరణార్థులు సుప్రీంకోర్టు ఆశ్రయించారు ఈ పిటిషన్ పై ఇవాళవిచారణ జరిపిన సుప్రీంకోర్టు ఇక్కడ ఉండడానికి వీల్లేదని తేల్చి చెప్పేసింది.

# అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లండి

గుంతకల్లు : **నివాస్ న్యూస్ ప్రతినిధి** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 11నెలలోనే రాష్ట్రంలో చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని బలిజ కళ్యాణ మండపంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్ అధ్యక్షతన మివీ మహానాడు కార్యక్రమం నిర్వహినంచారు. ముందుగా పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం సభా వేదికపై టిడిపి వ్యవస్థాపకులు నందమూరు తారకరామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందమూరి తారకరామారావు టిడిపిని స్థాపించి బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజకీయం నేర్పించారన్నారు. సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందన్నారు. ఆయన అడుగుజాడల్లోనే ప్రస్తుత సిఎం చంద్రబాబు పార్టీని నిడిపిస్తూ బడుగు,బలహీన వర్గాలకు రాజకీయంగా పెద్దపీట వేస్తున్నారన్నారు. గత వైసిపి పాలనలో అన్ని వ్యవస్థలను జగన్మోహన్‌రెడ్డి నిర్వీర్యం చేశారన్నారు. సంక్షేమ పథకాల నిధులను పక్కదారి పట్టించి ప్రజలను మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి 11 నెలల్లోనే రాష్ట్రంలో అభివద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నా రు. అదే తరహాలోనే ప్రజలకిచ్చిన హామీలను సిఎం చంద్రబాబు నాయుడు నెరవేరుస్తున్నారన్నారు. హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి జిల్లాలోని రైతులకు సాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

# ప్రతిభతోనే ఏదైనా సాధిస్తాం

అనంతపురం : **నివాస్ న్యూస్ ప్రతినిధి** విద్యాభ్యాసంలో పోటీ నెలకొన్న ప్రస్తుత సమాజంలో ప్రతిభ ఆధారంగానే విద్యార్థులు అనుకున్నది సాధిస్తారని ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. సోమవారం నగరంలోని వాల్మీకి కళ్యాణ మండపంలో వాల్మీకి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి విద్యార్థులకు ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అత్యుత్తమమైన శిఖరాలను అధిరోహించాలంటే ప్రతిభ తోనే సాధ్యమవుతుందన్నారు. నేటి తరం విద్యార్థులందరూ సిద్ధమై బాగా చదివి తల్లి తండ్రుల ఆశయాలు నెరవేర్చాలన్నారు. రాబోవు రోజుల్లో ఉత్తమ స్థానాలు అధిరోహించి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. ఇక్కడున్న ప్రతి విద్యార్థి ఎంతగానో గర్వించదగిన వారని ఇలా ప్రోత్సహించడం తమకు ఆనందంగా ఉందన్నారు. అత్యుతమ మార్కులు సాధించి ఒకరిని మించి మరొకరు పోటా పోటీగా చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వాల్మీకి విద్యార్థులందరూ సమాజాభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.


# నివాస్ న్యూస్ ఎఫెక్ట్!

## హైడ్రాలో 12 గంటల దుర్గతి తగ్గింది ..!

## 8 గంటలకే పని పరిమితి అయింది..!

## కమిషనర్ రంగనాథ్ జోక్యం - ఉద్యోగుల్లో ఊపిరి పీల్చే పరిస్థితి





**హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్, మే 19:**

తెలంగాణలోని ప్రముఖ ఔట్సోర్సింగ్ ఏజెన్సీ హైడ్రా (HYDRA) ఉద్యోగులపై మానవత్వాన్ని మరిచిపోయినట్లు వ్యవహరిస్తోందన్న ఆరోపణలపై నివాస్ న్యూస్ వరుస కథనాలు వెలుగులోకి తీసుకొచ్చిన నేపథ్యంలో, చివరకు కమిషనర్ రంగనాథ్ జోక్యం చేసుకున్నారు. ఇప్పటి వరకు రోజుకు 12 గంటలుగా పనిచేస్తున్న ఉద్యోగులకు, ఇకపై 8 గంటలకే పని పరిమితి విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయం ఉద్యోగుల్లో కొంతవరకు ఊరటను కలిగించినప్పటికీ, సమస్యలన్నీ ముగిశాయని మాత్రం కాదు.

ముడుపుల మాఫియా – హైడ్రా అడ్మిన్‌పై ఆరోపణల వర్షం

హైడ్రాలో ఉద్యోగం సంపాదించాలంటే లక్షల్లో ముడుపులు చెల్లించాల్సిందేనని నిరుద్యోగులు ఆరోపిస్తున్నారు. "ఒక్క మార్కు తేడాతో కానిస్టేబుల్ ఉద్యోగం కోల్పోయిన వారికి హైడ్రా ఓ ఆశల కిరణంగా కనిపించింది. కానీ అక్కడ కూడా డబ్బే దేవుడు అయిపోయింది," అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడ్మిన్ రవికుమార్ ఆధ్వర్యంలో ఈ ముడుపుల వ్యవహారం నడుస్తోందన్న ఆరోపణలు భారీగా వెల్లువెత్తుతున్నాయి. పదవులు, డ్యూటీలు, ఉద్యోగాలు... అన్నింటికీ ధరే ఉందని నిందలు వస్తున్నాయి.

నీతి గాలికొదిలిన హైడ్రా? – మానవత్వానికి దూరమైన వ్యవస్థ

ఉద్యోగులు సెలవుల్లేకుండా శ్రమిస్తున్నారు. మానసిక ఒత్తిడి, పనితీరు పట్ల నిరసన, నిబంధనల పట్ల అవహేళనుఇవి హైడ్రాలో నిత్యకృత్యాలుగా మారాయి. "మేమూ మనుషులమే సెలవులు కావాలి, గౌరవం కావాలి, పారదర్శకత కావాలి," అంటూ ఉద్యోగులు గళమెత్తుతున్నారు. విద్యార్థి సంఘాలు, మేధావులు కూడా ఈ వ్యవస్థపై తీవ్ర స్థాయిలో ప్రశ్నలు వేస్తున్నారు.

ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలంటే పోరాటమే దారి

"జీతాల కోసం పని చేస్తున్నామే తప్ప... మానవ గౌరవాన్ని తాకట్టు పెట్టాలని ఎప్పుడూ ఒప్పుకోము," అంటున్నారు ఉద్యోగులు. కమిషనర్ రంగనాథ్ తీసుకున్న నిర్ణయం తాత్కాలిక ఉపశమనం కలిగించినా, నియామక ప్రక్రియలో పారదర్శకత, జీత భద్రత, సెలవుల హక్కులు వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాల్సిన అవసరం ఉందని ఉద్యోగులు చెబుతున్నారు.

హర్షం – కానీ పోరాటం ఇంకా కొనసాగాలి

8 గంటల పనితీరు అమలు కావడం ఉద్యోగుల్లో హర్షం కలిగించిందనిపించినా, పని వాతావరణం, మాఫియా పాలన, ఒత్తిడిలో ఉపాధి వంటి ప్రధాన సమస్యలు ఇంకా పరిష్కారానికి దూరంగానే ఉన్నాయని వారు చెబుతున్నారు. ఈ వ్యవస్థలో నిజాయితీకి స్థానం లేదన్న అనుమానాలు ప్రజల్లో పెరిగిపోతున్నాయి. సమగ్ర విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలంటూ, విద్యార్థి సంఘాలు, నిరుద్యోగులు, మేధావులు ఒక గొంతుగా డిమాండ్ చేస్తున్నారు. నివాస్ న్యూస్ స్ట్రీన్ ఆపరేషన్ ద్వారా వెలుగులోకి వచ్చిన ఈ నిజాలు ఔట్‌సోర్సింగ్ వ్యవస్థలో ఉన్న చీకటి కోణాలను విప్పిచూపుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, హైడ్రా వ్యవస్థపై పునఃపరిశీలన చేసి, ఉద్యోగులకు ఆత్మగౌరవంతో కూడిన జీవన విధానం అందించాలంటూ ప్రజలు కోరుతున్నారు.

# బావురుమంటోన్న 'బర్లీ' రైతులు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



ఒంగోలు : కొనుగోలు చేసే వారు లేక బ్లాక్ బర్లీ పొగాకు రైతులు బావురుమంటున్నారు. కొనుగోలుదారుల కోసం ఎదురు చూస్తున్నారు. వారు నిర్ణయించిన ధరకు తెగనమ్ముకోవాల్సి వస్తోంది. దీంతో, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పొగాకుపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం సమీక్ష చేశారు. పొగాకు పంటను కొనుగోలు చేయాలని, గిట్టుబాటు ధరలు వచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. బర్లీ పొగాకుకు క్వింటాలుకు రూ.12,500 ధర కల్పించాలని నిర్దేశించారు. అయినా, ధరలో మార్పులేదు. వర్జీనియా పొగాకును రైతులు వేలం కేంద్రాలకు తెస్తే ఎంతోకొంతకు కొంటున్నారు. బర్లీ పొగాకును ఇతర పంటల మాదిరిగానే రైతులు ఇళ్ల వద్దనే అమ్ముకోవాల్సి వస్తోంది. పందిళ్లలో ఆరపెట్టారు. వ్యాపారులు వస్తేనే దాన్ని తీసి ప్రాసెస్ చేస్తున్నారు. ఈ పొగాకును కొనేందుకు వ్యాపారులు ముందుకు రావడం లేదు. దీంతో, రైతులు ఆందోళనతో రోడ్డెక్కుతున్నారు. ఈ పొగాకును ప్రకాశం జిల్లాలోని ఉత్తర ప్రాంతం, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో 96 వేల ఎకరాల్లో సాగు చేశారు. గతేడాది క్వింటాలుకు రూ.18 వేలు ధర పలికింది ఇండియన్ టుబాకో కంపెనీ (ఐటిసి)తోపాటు ఇతర కంపెనీలూ కొన్నాయి. దీంతో, ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరిగింది. ఇప్పుడు ఈ పొగాకు పంట ఎక్కువగా ఉందనే కారణంతోపాటు ఎగుమతులు లేవనే పేరుతో కొనుగోళ్లు ఆపేశారు. దీంతో, క్వింటాలు ధర రూ.8 వేలకు పడిపోయింది. రైతులు ఎకరాకు లక్ష దాకా పెట్టుబడి పెట్టారు. వాతావరణం అనుకూలంగా లేనందున దిగుబడి తగ్గింది. అకాల వర్షాలూ పొగాకు సాగును కోలుకోలేని దెబ్బతీశాయి. ఎకరాకు పది క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. కనీసం రూ.15 వేలకు కొంటేనే పెట్టుబడి ఖర్చయినా వస్తుందని రైతులు అంటున్నారు.

వ్యాపారుల సిండికేట్‌తో వర్జీనియా పొగాకు రైతులకూ తప్పని కష్టాలు

వర్జీనియా పొగాకు పండించిన రైతులకూ ఈ ఏడాది కష్టాలు తప్పడం లేదు. వేలం కేంద్రాల్లో కొనుగోలు చేస్తున్నా ధర గిట్టుబాటు కావడం లేదు. వ్యాపారులు సిండికేట్ అవుతున్నారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.280 కనిష్ట ధర రూ.200 మాత్రమే ఇస్తున్నారు. రైతులకు గిట్టుబాటు కావడం లేదు. ధరలు పెంచాలని రైతులు కోరుతుంటే పొగాకు నాణ్యత లేదంటూ వ్యాపారులు సాకులు చెప్తున్నారు. రోజూ వేలం కేంద్రాలకు వస్తోన్న పొగాకులో 25 శాతంపైగా బేళ్లను కొనకుండా .తిరస్కరిస్తున్నారు. వేలం ప్రారంభమై రెండు నెలలవుతోంది. వర్జీనియా పొగాకు మన రాష్ట్రంతోపాటు ,కర్ణాటకలోనూ పండిస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోనే ఎక్కువగా సాగవుతోంది ఈ ఏడాది రాష్ట్రంలో 140 మిలియన్ కిలోలకు అనుమతి ఇచ్చారు. ఎకరాకు లక్షన్నరకుపైగా పెట్టుబడి పెట్టారు. కౌలు రైతులకు కౌలు రూపంలో మరో రూ.25 వేలు అదనంగా భారం పెరిగింది. గరిష్ట ధర కిలోకు రూ.300లకుపైగానే ఆశించారు. దక్షిణాది నల్లరేగడి నేలల్లో పండించిన వర్జీనియా పొగాకును శుక్రవారం నాటికి 1,35,58,599 కిలోలు కొనుగోలు చేశారు. ఇప్పటి వరకూ సగటు ధర రూ.254,75 మాత్రమే ఉంది. శుక్రవారం నాటి సగటు ధర రూ.245.62 ఉంది. గత సగటు ధర కూడా రాలేదు. 1129 బేళ్లను కొనకుండా తిరస్కరించారు. తేలిక నేలల్లో పండించిన వర్జీనియా పొగాకును శుక్రవారం నాటికి 1,56,18,328 కిలోలు కొనుగోలు చేశారు. సగటు ధర రూ.258.63 ఉంది. శుక్రవారం సగటు ధర రూ.246.42కే పరిమితం అయ్యింది. 843 బేళ్లను కొనకుండా తిరస్కరించారు. వ్యాపారులు పది నుంచి 18 మంది మాత్రమే వేలంలో పాల్గంటున్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేశమే ప్రత్యామ్నాయం

వర్జీనియా పొగాకు వేలం కేంద్రాల్లోగానీ, బర్లీ పొగాకు మార్కెట్‌లోకిగానీ కేవలం వ్యాపారులపై ఆధారపడితే రైతులకు మేలు జరగదు. వేలల కేంద్రాల్లో పోటీ పెరగాలంటే ప్రభుత్వరంగ సంస్థలను దించడమే ఏకైక ప్రత్యామ్నాయం. గతంలో వ్యాపారులు కొనని సందర్భాల్లో పొగాకు ఉత్పత్తిదారుల సమాఖ్యకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇచ్చి కొనుగోలు చేయించింది. అప్పుడు రైతులకు గిట్టుబాలు ధర వచ్చింది. సంక్షోభ సమయాల్లో పొగాకు బోర్డును, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ (ఎస్‌టిసి)ను కూడా రంగంలోకి దిగి కొనుగోలు చేసిన సందర్భాలు గతంలో ఉన్నాయి. ఇప్పుడూ అదే విధంగా చేయాలని, గిట్టుబాటు ధర కల్పించాలని పొగాకు రైతులు కోరుతున్నారు.


# తల్లైనా తగ్గేదేలేదు.. ..



కన్నడ బ్యూటీ ప్రణీత అందం..అభినయం చూసి టాలీవుడ్ లో పెద్ద హీరోయిన్ అవుతుందని భావించారంతా. ఆ తరహాలో కొన్ని సినిమాలు చేసింది. స్టార్ హీరోలతో తెరను పంచుకోవడంతో ఆరోజు కాకపోతే తర్వాతైనా పెద్ద స్టార్ కాకుండాపోతుందా? అని ఓ సెక్షన్ ఆడియన్స్ విశ్వసించారు. కానీ అది జరగలేదు. 'బావ' సినిమాతో లాంచ్ అయిన బ్యూటీ అటుపై ఆరేడు సినిమాలు చేసి టాలీవుడ్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఎక్కడ నుంచైతే వచ్చిందో మళ్లీ అక్కడికే తిరోగమనం చెందాల్సి వచ్చింది. మధ్యలో బాలీవుడ్..కోలీవుడ్ లో కొన్ని సినిమాలు చేసింది. కానీ మాతృభాషలో దక్కిన గుర్తింపు ఇంకె భాషలో దక్కలేదు. ఈ క్రమంలో వ్యాపారవేత్త నితిన్ రాజు తో ప్రేమలో పడింది. కొన్నాళ్ల పాటు ప్రేమ అటుపై పెళ్లి సంగతి తెలిసిందే. ఇటీవలే ఓ బిడ్డకి జన్మనిచ్చింది. ఈ నేపథ్యంలో ప్రణీత సినిమా కెరీర్ ముగిసినట్లే అని అంతా భావించారు. పెళ్లైంది. ..పిల్లకి తల్లైంది ఇక కుటుంబ జీవితానికే అంకితమవుతుందని భావించారు. కానీ అమ్మడు మ్యాకప్ వేసుకోవడం లో వెనుకడుగు వేయలేదు. పెళ్లి చేసుకున్నా సినిమాల్లో కొనసాగింది. భర్తని ఒప్పించి తనకిష్టమైన రంగం వైపు రాణించాలనే కొర్కెను నెరవేర్చుకుంటుంది. మరోవైపు సోషల్ మీడియా వేదికగా సెగలు తగ్గలేదు. ఎప్పటికప్పుడు ఇన్ స్టా వేదికగా హాట్ ఫోటోలతో వెడెక్కిస్తూనే ఉంది. తల్లి అయింది కాబట్టి ఈసారైనా ఆ వేగం తగ్గుతుందని అంతా భావించారు. కానీ తగ్గేదేలే అంటూ దూసు కుపోతుందని తాజా ఫోటో చూస్తే అర్ధమవుతుంది. బీచ్ లో బికినీలో దిగిన ఓ ఫోటో ఒకటిప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. బ్లాక్ కలర్ హాట్ బికినీ లో అలా వాక్ చేసుకుంటో వస్తోన్న వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

# తమన్నా ఇదే కరెక్ట్ రూట్ అనుకుంటే మాత్రం..!


సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. రెండు దశాబ్దాల నుంచి కథానాయికగా రాణించడం అన్నది చాలా పెద్ద టాస్క్. సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. శ్రీ సినిమాతో మొదలైన ఆమె కెరీర్ ఇప్పటికీ తన పాత్రలతో అలరిస్తుంది. సినిమా పట్ల తమన్నాకి ఉన్న ప్యాషన్, అంకిత భావమే ఆమెను ఇక్కడిదాకా తీసుకొచ్చిందని చెప్పొచ్చు. ఒకప్పుడు స్టార్స్ అందరితో కలిసి నటించిన తమన్నా ఇప్పుడు సెలెక్టెడ్ సినిమాలు చేస్తుంది. బాలీవుడ్ లో వెబ్ సీరీస్ లతో కూడా అలరిస్తున్న అమ్మడు సౌత్ లో మాత్రం తన మార్క్ చాటే సినిమాలను ఎంపిక చేసుకుంటుంది. లేటెస్ట్ గా తమన్నా ఓదెల 2 సినిమాలో నటించింది. అశోక్ తేజ డైరెక్ట్ చేసిన ఈ సినిమాకు సంపత్ నంది అన్నీ తానై నడిపించాడు. ఓదెల కమర్షియల్ ఫ్యాక్టర్స్ ని పక్కన పెడితే తమన్నా చేసిన ఈ అటెంప్ట్ కి ఆడియన్స్ ఇంప్రెస్ అవుతున్నారు. అంతేకాదు తమన్నా ఈ రూట్ లోనే వెళ్తే బెటర్ అని భావిస్తున్నారు. ఓదెల 2 కథ ఇదివరకు చాలా సినిమాల కథలను పోలి ఉ ఒదన్న టాక్ ఉన్నా తమన్నా ఇలానే ఫిమేల్ సెంట్రిక్ కథలతో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేసే పాత్రలు చేస్తే బాగుంటుందని అనుకుంటున్నారు. తమన్నాలో ఉన్న అసలు నటి ఇలాంటి సినిమాలు చేసినప్పుడు మాత్రమే బయటకు వస్తుంది. ఐతే ఓదెల 2 సినిమా చేస్తున్న టైం లో తమన్నా కూడా ఇక మీదట లేడీ ఓరియెంటెడ్ సినిమాలే అది కూడా కాస్త డిఫరెంట్ గా ఉండేలా ప్లాన్ చేయాలని అనుకున్నదట. ఓదెల 2 అటెంప్ట్ కి తమన్నా వరకు మంచి మార్కులే పడ్డాయి. ఐతే నెక్స్ట్ సినిమాల్లో కథా బలం కూడా బాగుండే సినిమాలు చేస్తే తను పెట్టే ఎఫర్ట్ కి మించిన రిజల్ట్ వచ్చే ఛాన్స్ ఉంటుంది.



ఐతే ఇన్నేళ్ల కెరీర్ లో ఇప్పటికీ తమన్నాని లీడ్ రోల్ లో పెట్టి సినిమాలు చేస్తున్నారు

# స్టార్ హీరో డాటర్.. స్టన్ అయ్యేలా


బాలీవుడ్ సినిమా ప్రపంచంలో ఇటీవల కాలంలో స్టార్ హీరోలకు సంబంధించిన ఫ్యామిలీ మెంబర్స్ సినిమాల్లోకి కాస్త ఎక్కువగానే ఎంట్రీ ఇస్తున్నారు. ముఖ్యంగా స్టార్ డాటర్స్ అయితే నేటితరం గ్లామర్ హీరోయిన్స్ కి ఏ మాత్రం తక్కువ కాకుండా అడుగుపెడుతూ ఉండడం విశేషం. ఇక గత కొంత కాలంగా సైఫ్ అలీ ఖాన్ కూతురు కూడా గ్లామరస్ హీరోయిన్ గా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపును అందుకునే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ఈ బ్యూటీ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న ఫోటోలకు కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఎలాంటి ఫోటోలు పోస్ట్ చేసిన కూడా నిమిషాల్లో వైరల్ అవ్వాల్సిందే. సారా అలీ ఖాన్ ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీ లో చాలా బిజీగా ఉన్న హీరోయిన్స్ లలో ఒకరు. మొదట బద్రీనాథ్ సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ ఆ తర్వాత సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా నేటి తరం యువ హీరోలతో అవకాశాలు అందుకుంటోంది. ఇక అప్పుడప్పుడు బికినీ అందాలతో కూడా షాక్ ఇస్తోంది. సోషల్ మీడియాలో కూడా ఈ బ్యూటీకి ఈ మధ్యకాలంలో ఫ్యాన్ ఫ్లవర్స్ ఒక్కసారిగా పెరిగి పోయారు. ఆమె పోస్ట్ చేస్తున్న ఫోటోలు చూస్తే ఎవరికైనా సరే దిమ్మతిరగాల్సిందే. రీసెంట్ గా మోకాళ్ళ మీద కూర్చుని ఉన్న ఒక ఫోటోలో చాలా స్టైలిష్ గా కనిపించింది. సారా గతంలో ఎప్పుడూ లేని విధంగా దర్శనమివ్వడంతో పాటు పాటు ఒక అర్ధవంతమైన క్యాప్షన్ కూడా ఇచ్చింది. నేను నా



మోకాళ్ళమీద లేను.. కానీ ప్రస్తుతం డైమండ్స్ దొరుకుతున్నాయి అంటూ వివరణ ఇచ్చింది.

# నివాస్ న్యూస్ సినిమా

## జిల్లనిపించిన గురు బ్యూటీ




విక్టరీ వెంకటేష్ నటించిన గురు చిత్రంతో తెలుగు వారికి పరిచయమైంది రితికా సింగ్. పాత్ర స్వభావానికి తగ్గట్టు రితిక మాస్ అప్పీల్ రఫ్ నేచర్ ఆ మూవీకి పెద్ద ప్లస్ అయ్యాయి. నటిగా మంచి మార్కులే వేసారు క్రిటిక్స్. కానీ ఎందుకనో రితిక తెలుగు సినీపరిశ్రమలో క్లిక్ కాలేదు. ప్రస్తుతానికి తమిళంలోనే అడపాదడపా నటిస్తోంది. ఏడాది కాలంగా ఆశించినంత పెద్ద అవకాశాల్ని అయితే అందుకోలేదు. అయితే ఇతర నాయికలకు ధీటుగా సోషల్ మీడియాలో కొన్ని టీజింగ్ వీడియోలు ఫోటోలను షేర్ చేస్తూ అభిమానుల్ని ఆటపట్టిస్తోంది.